

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 10, సెప్టెంబర్ 2026 — 16 పేజీలు



2 లో

నేడే ఆఖరు...

ఆన్‌లైన్ చేస్తేనే రూ. 500 బోనస్ రైతులకు అదనపు ఆదాయం

నేటితో ముగియనున్న రిజిస్ట్రేషన్

ఏడు సన్న రకాల వడ్లకు వర్తింపు గడువు పెంచాలంటున్న రైతులు

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వరి సాగు చేస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ రైతులకు అదనపు భరోసాను కల్పిస్తోంది. సాధారణ రకాలతో పోలిస్తే సన్న రకాలకు మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో పాటు ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో రైతులు సన్న వడ్ల సాగువైపు ఆసక్తి చూపుతున్నారు.

ఆన్‌లైన్ చేస్తేనే రూ. 500 బోనస్.....

వర్షాకాలం సీజన్ లో వరి పంట సన్నరకం సాగు చేసిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందించే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ పొందేందుకు రైతులు తాము సాగు చేస్తున్న సన్నరకం విత్తనాల వివరాలను వ్యవసాయ శాఖ పోర్టల్ లో ఆన్‌లైన్ లో లేదా సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాన్ని సమర్పించి సంబంధిత అధికారుల దగ్గర నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌కు చెక్..?

రాష్ట్రంలో ఉపసర్పంచ్‌లకు క్రాష్ చెక్..

వారం రోజుల గడువే.. ఆ తదుపరి కలెక్టర్..

ఊసురుమంటున్న ఉపసర్పంచ్‌లు..



2లో

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో పంచాయితీరాజ్ శాఖ నియమ నిబంధనల మేరకు చట్టానికి లోబడి గ్రామ పంచాయితీలలో చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వ పరంగా నిధుల విడుదలకు సర్పంచ్, ఉప సర్పంచ్, జాయింట్ చెక్ పవర్ ఉండడంతో ప్రభుత్వాలకు.. న్యాయస్థానాలకు ఎక్కడలేని తలనొప్పులు దాపరించడం.. గ్రామాలలో ఆయా రాజకీయ పార్టీల మధ్య బేధాభిప్రాయాలు రావడం సర్పంచ్‌ది ఒక గ్రూప్.. ఉప సర్పచ్‌ది మరో గ్రూప్‌తో.. గ్రామంలో నిధులు ఉండి కూడా గ్రూప్ తగాదాల వల్ల వేలాది గ్రామపంచాయితీలలో నిధులు మురిగిపోయిన సంఘటనలు కొకొల్లలు..

సాగుభూముల్లో వెంచర్ల జోరు!

- కార్పొరేషన్ కళ్లుగప్పి..
- శివార్లలో వెంచర్ల
- సాగుభూముల్లో
- జేసీబీలతో రహదారులు
- అనుమతుల్లేకుండానే
- ప్లాట్ల విక్రయాలునిబంధనలు గాలికి..
- అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- కొనుగోలుదారులకు భవిష్యత్‌లో ఇక్కట్లు
- అక్రమ లేఅవుట్లపై చర్యలు శూన్యం



2లో

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగరం విస్తరిస్తోంది.. శివారు ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయి. ఇదే అదనుగా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారు లు నిబంధనలను పక్కనపెట్టి వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు తీసుకున్నారా? లేఅవుట్ ఆమోదం ఉందా? వ్యవసాయ భూమి వ్యవసాయేతర అవసరాలకు మారిందా? అన్నది పట్టించుకోకుండా రోడ్లు వేసి, ప్లాట్లు విభజించి విక్రయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో ఒకవైపు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండగా.. మరోవైపు జీవితకాల పొదుపుతో స్థలం కొనుగోలు చేస్తున్న సామాన్యులు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటోంది.

ప్రజల్లో చైతన్యాన్ని నింపిన మహనీయులు

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా సామాన్య ప్రజల సమస్యలను, సామాజిక రుగ్మతలను, అన్యాయాలను ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని అన్నారు.

2లో

సాగుభూముల్లో వెంచర్ల జోరు!

కార్పొరేషన్ కల్లగప్పి.. శివార్లలో వెంచర్ల
సాగుభూముల్లో జేసీబీలతో రహదారులు
అనుమతుల్లేకుండానే ప్లాట్ల విక్రయాలు
నిబంధనలు గాలికి.. అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు
ప్రభుత్వ ఆదాయానికి గండి
కొనుగోలుదారులకు భవిష్యత్‌లో ఇక్కట్లు
అక్రమ లేఅవుట్లపై చర్యలు శూన్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగరం విస్తరిస్తోంది.. శివారు ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయి. ఇదే అదనుగా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారు లు నిబంధనలను పక్కనపెట్టి వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చుత ున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు తీసుకున్నారా? లేఅవుట్ ఆమోదం ఉందా? వ్యవసాయ భూమి వ్యవసాయేతర అవసరాలకు మారిందా? అన్నది పట్టించుకోకుండా రోడ్లు వేసి, ప్లాట్లు విభజించి విక్రయి స్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో ఒకవైపు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండగా.. మరోవైపు జీవితకాల పొదుపుతో స్థలం కొనుగోలు చేస్తున్న సామాన్యులు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటోంది.

శివార్లే అడ్డాగా.. .....

గోదావరిఖని చుట్టుపక్కల 8వ ఇన్‌క్లైన్ కాలనీ పరిసరాలు, మేడిపల్లి, సెంటినరీ కాలనీ వైపు వెళ్లే మార్గాలు, జీడీకే గనుల పరిసర గ్రామాల్లోని ఖాళీ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడింది. రామగుండం శివార్లలో మల్కాపూర్ లేబర్ కాలనీ దాటిన తర్వాతి ప్రాంతాలు, లక్ష్మీపురం, అంతర్గాం మండల సరిహద్దులు, ఎన్‌టీపీసీ పరిసర గ్రామాల్లోనూ భూములను వెంచర్లుగా మార్చుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రధాన పట్టణానికి దూరంగా ఉండటంతో అధికారుల నిఘా తక్కువగా ఉంటుందని భావించి ఈ ప్రాంతాలను ఎంచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

సాగుభూముల్లో రోడ్లు..

వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చే ముందు సంబంధిత నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు పొందాల్సి ఉంటుంది. కానీ కొన్ని ప్రాంతాల్లో తొలుత జేసీబీలతో భూమిని చదును చేసి రహదారులు వేస్తున్నారు. అనంతరం కొలతలు వేసి ప్లాట్లుగా విభజిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు, రహదారులు, వెంచర్ బోర్డులు ఏర్పాటు చేసి కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారు. భూమి స్వరూపం మారుతున్నా సంబంధిత శాఖల అధికారులు ముందస్తుగా అడ్డుకోకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అనుమతులున్నాయ్ అంటూ..

లేఅవుట్ ఆమోదం ఉంది.. రిజిస్ట్రేషన్ అవుతుంది.. త్వరలో రోడ్లు, డ్రైనేజీ వస్తాయ్ అంటూ ప్లాట్ల విక్రయాలు చేస్తున్నట్లు పలువురు కొనుగోలుదారులు చెబుతున్నారు. అసలు లేఅవుట్ అనుమతి ఉందా? ఏ సంస్థ నుంచి ఆమోదం పొందింది? రహదారులు, పార్కులు, ప్రజా అవసరాలకు స్థలం కేటాయించారా? అన్న వివరాలను చాలామంది పరిశీలించకుండానే కొనుగోలు చేస్తున్నారు. భవిష్యత్తులో ఇల్లు నిర్మించేందుకు అనుమతులు లభించకపోతే పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న.

రిజిస్ట్రేషన్లు ఎలా? .....

అనుమతులు లేని లేఅవుట్లలోని ప్లాట్ల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు అనుమతి లేని లేఅవుట్లపై అధికారులు చర్యలు తీసుకుంటామని చెబుతుంటే.. మరోవైపు ఆయా భూముల్లో క్రయవిక్రయాలు ఎలా జరుగుతున్నాయన్నది అంతుచిక్కడం లేదు. సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిధిలో జరిగిన లావాదేవీలను పరిశీలిస్తే అక్రమ లేఅవుట్ల వ్యవహారంలో అసలు చిత్రం బయటపడే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

మౌలిక వసతుల మాటేమిటి?

వెంచర్ వేసే సమయంలో రహదారులు, డ్రైనేజీ, వీధిదీపాలు, విద్యుత్ సౌకర్యం వంటి హామీలు ఇస్తున్నారు. ప్లాట్లు అమ్ముడైన తర్వాత పరిస్థితి మారుతోంది. అనుమతులు లేని లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించేందుకు స్థానిక సంస్థలు నిబంధనల కారణంగా వెనుకడుగు వేస్తే.. కొనుగోలుదారులే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వర్షం పడితే రోడ్లు బురదమయంగా మారడం, మురుగునీరు నిలవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

అధికారుల సమన్వయం ఎక్క? ....

అక్రమ లేఅవుట్లను అడ్డుకోవాలంటే రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. శివారు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా భూములను చదును చేస్తున్నప్పుడే గుర్తించి పనులను నిలిపివేయాలి. ఇప్పటికే వెలిసిన వెంచర్లపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి, అనుమతులు, భూమి మార్పిడి, రహదారులు, ప్రజా స్థలాల కేటాయింపులను తనిఖీ చేయాలి. అక్రమంగా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

ఇకనైనా ఉక్కుపాదం మోపేనా? ....

రామగుండం నగరం చుట్టూ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అక్రమ లేఅవుట్లపై ఇప్పటికైనా సమగ్ర తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉంది. గతంలో వెలిసిన వెంచర్లను పరిశీలించడంతో పాటు కొత్తగా భూములు చదును చేస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. ప్రజలు జీవితకాల పొదుపుతో కొనుగోలు చేసే ప్లాట్లకు చట్టబద్ధత ఉండేలా చూడాలి. రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై చర్యలు వేగవంతమైన వేళ.. రామగుండం శివార్లలో సాగుతున్న అక్రమ లేఅవుట్ల దందాపై కార్పొరేషన్, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులు ఎప్పుడు ఉక్కుపాదం మోపుతారో వేచి చూడాలి.

ఉపసర్పంచ్ల చెక్ పవర్‌కు చెక్?

రాష్ట్రంలో ఉపసర్పంచ్‌లకు క్రాష్ చెక్.. వారం రోజుల గడువే..
ఆ తదుపరి కలెక్టర్.. ఊసురుమంటున్న ఉపసర్పంచ్‌లు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో పంచాయితీరాజ్ శాఖ నియమ నిబంధనల మేరకు చట్టానికి లోబడి గ్రామపంచాయితీలలో చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వ పరంగా నిధుల విడుదలకు సర్పంచ్, ఉప సర్పంచ్, జాయింట్ చెక్ పవర్ ఉండడంతో ప్రభుత్వాలకు.. న్యాయస్థానాలకు ఎక్కడలేని తలనొప్పులు దాపరించడం.. గ్రామాలలో ఆయా రాజకీయ పార్టీల మధ్య బేధాభిప్రాయాలు రావడం సర్పంచ్‌ది ఒక గ్రూప్.. ఉప సర్పంచ్‌ది మరో గ్రూప్‌తో.. గ్రామంలో నిధులు ఉండి కూడా గ్రూప్ తగాదాల వల్ల వేలాది గ్రామపంచాయితీలలో నిధులు మురిగిపోయిన సంఘటనలు కొకొల్లలు.. ఇటీవల 9 మాసాల క్రితం గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగినప్పటికి సర్పంచ్‌కి, ఉప సర్పంచ్‌కి పొత్తుల చెక్‌పవర్ ఉందన్న భరోసాతో ఉపసర్పంచ్ పదవి కోసం అనేక గ్రామాలలో లక్షల రూపాయలు గుమ్మరించి ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఆ సంబరం ఇక అక్కడనే ఆగిపోయింది.. కొండనాలుకకు మందు వేస్తే.. ఉన్న నాలుక ఊడిపోయినట్లు.. అప్పటికే పంచాయితీలలో గతంలో చేసిన అభివృద్ధి పనుల బకాయిలు, పేరుకుపోయి ఉండడం.. ఇటీవల అరకోరగా పంచాయితీలకు కొంతమేరకు నిధులు విడుదల కావడంతో పంచాయితీలలో సర్పంచ్, ఉపసర్పంచ్‌ల మధ్య వాడి వేడిగా గ్రూప్ తగాదాలు మొదలయ్యాయి. దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి తల నొప్పిగా మారింది. ఇక పరిస్థితులు ఇలా ఉంటే లాభం లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధంగా నిపుణుల ఆలోచన మేరకు ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేస్తే.. కొత్త ఇబ్బందులు వచ్చిపడ్తాయని, దీనితో సమస్య మొదటికి వస్తుందని భావించి, ఇక నుండి గ్రామపంచాయితీలలో అభివృద్ధి పనుల కోసం, సిబ్బంది జీతభత్యాల కోసం పంచాయితీ పరిధిలో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించేందుకు విడుదల చేసే నిధుల విషయంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ వారం రోజుల వ్యవధి(7రోజులు)లో సంతకం చేయాలని, లేని పక్షంలో క్రాష్ (కొట్టివేయబడుతుందని) ఆ తదుపరి సంతకం చేయకుంటే జిల్లా కలెక్టర్ ప్రొసిడింగ్ తీసుకుని ఉప సర్పంచ్ సంతకం లేకుండానే బిల్లు పాస్ అయ్యే విదంగా పంచాయితీరాజ్ చట్టానికి సవరణ అవసరమని, ప్రభుత్వం గుర్తించినట్లు తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర క్యాబినేట్ ముందుకు ఈ బిల్లును తీసుకురావడానికి చట్టసవరణకు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. క్యాబినేట్ ఆమోదం పొందితే అసెంబ్లీలో ప్రొరోగ్ కాగానే ఆర్డినెన్స్ ప్రభుత్వం ఇవ్వనుంది. అసెంబ్లీ సమావేశం తర్వాత ఆ ఆర్డినెన్స్‌కు ఆమోదం పొందే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. పంచాయితీలలో ఇలా పదే పదే సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల మధ్య సమస్యలు తలెత్తితే ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేయడానికి సైతం వెనుకాడకుండా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది.

అంతట ఆదిపత్యపోరే..

గ్రామపంచాయితీలలో సర్పంచ్, ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌పై సర్వత్ర తొమ్మిది మాసాలుగా చర్చలు జరుగుతున్నప్పటికి ఈనాటికి చెక్‌లపై సంతకాలు చేయడంలో వేలాది గ్రామపంచాయితీలలో తీవ్ర జాప్యం జరుగుతుందని పంచాయితీరాజ్ శాఖ ఉన్నతాధికారులు లబోదిబోమంటున్నారు. దీనితో అనేక పంచాయితీలలో నిధులు ఉండికూడా పనులు ఆలస్యం జరుగుతున్నాయని పంచాయితీరాజ్ శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందించినట్లు తెలుస్తుంది. ఈ సమస్యలకు ప్రధానంగా స్థానికంగా వేరు వేరు రాజకీయ పార్టీలు.. వేరు వేరు కారణాలు.. సొంత పార్టీల నాయకులు అయినప్పటికి వ్యక్తుల మధ్య వ్యక్తగత కక్షలు, ఆదిపత్యపోరు, మరికొన్ని చోట్ల పర్సంటేజీల పొరాటం, ఇలా అనేక రకాల కారణాలు ఉన్నట్లు తెలుస్తుంది. అనేక గ్రామపంచాయితీలలో అభివృద్ధి పనులు పూర్తయినప్పటికి నిధులు విడుదల చేయడంలో పంచాయితీలలో చెక్ పవర్ సమస్య తలెత్తుతుంది. ఈ నేపథ్యంలో ఉప సర్పంచ్‌ల చెక్ పవర్.. రద్దు చేయాలా..? వద్దా..? అన్న మీమాంసలో పంచాయితీరాజ్ శాఖ సూచనల మేరకు ప్రభుత్వం సమలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది.



నేడే ఆఖరు...

రైతన్న త్వరపడు...

ఆన్‌లైన్ చేస్తేనే రూ. 500 బోనస్ రైతులకు అదనపు ఆదాయం
నేటితో ముగియనున్న రిజిస్ట్రేషన్
ఏడు సన్న రకాల వడ్లకు వర్తింపు గడువు పెంచాలంటున్న రైతులు

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వరి సాగు చేస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ రైతులకు అదనపు భరోసాను కల్పిస్తోంది. సాధారణ రకాలతో పోలిస్తే సన్న రకాలకు మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో పాటు ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో రైతులు సన్న వడ్ల సాగువైపు ఆసక్తి చూపుతున్నారు.

ఆన్‌లైన్ చేస్తేనే రూ. 500 బోనస్.....

వర్షాకాలం సీజన్ లో వరి పంట సన్నరకం సాగు చేసిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందించే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ పొందేందుకు రైతులు తాము సాగు చేస్తున్న సన్నరకం విత్తనాల వివరాలను వ్యవసాయ శాఖ పోర్టల్ లో ఆన్‌లైన్ లో లేదా సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాన్ని సమర్పించి సంబంధిత అధికారుల దగ్గర నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

రైతులకు అదనపు ఆదాయం....

ప్రభుత్వ మద్దతు ధరకు అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ లభించడంతో సన్న వడ్లు పండించే రైతులకు అదనపు ఆదాయం సమకూరనుంది. సన్నరకాల సాగును ప్రోత్సహించడం ద్వారా నాణ్యమైన బియ్యం ఉత్పత్తిని పెంచడంతో పాటు వినియోగదారులకు సన్నబియ్యం అందుబాటులోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా ఉండవచ్చు అనేది మార్కెట్ వర్గాలు అంచనా.నేటితో ముగియనున్న రిజిస్ట్రేషన్.... వానాకాలంలో వరి సన్న రకం సాగు చేస్తున్న రైతులు విత్తనాలను ఫర్టిలైజర్ డీలర్ వద్ద కొనుగోలు చేసి ఉంటే అక్కడే నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది. సీడ్ ప్లాంట్ లు లేదా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి కొనుగోలు చేసినట్లయితే, ఆ రసీదు జిరాక్స్ తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ ఫారంను వ్యవసాయ అధికారులకు అందించి వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర రైతుల వద్ద నుంచి విత్తనాలు తీసుకున్న సందర్భాలలో లేదా సొంత పాత వడ్లను విత్తనాలుగా వాడిన రైతులు కూడా సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించి వారి దగ్గర వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. వ్యవసాయ శాఖ వెబ్ పోర్టల్ లో ఆన్‌లైన్ లో నమోదు చేసుకునేందుకు, వ్యవసాయ అధికారుల దగ్గర వివరాలు సమర్పించేందుకు నేడే ఆఖరి తేదీగా వ్యవసాయ అధికారులు సూచించారు.ఏడు సన్న రకాల వడ్లకు వర్తింపు....ప్రభుత్వం గతంలో 33 సన్నరకాలను గుర్తించి క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించగా, 202627 ఆర్థిక సంవత్సరం వర్షాకాల సీజన్‌లో ఎంపిక చేసిన ఏడు రకాలకే బోనస్ వర్తించేలా మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ సీజన్‌లో ప్రభుత్వం గుర్తించిన బీపీటీ5204, తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్15048), కునారం సన్నాలు (కేఎన్ఎం1638), జైశ్రీరామ్, హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్44 (సిద్ధి), కేఎన్ఎం7715 రకాల ధాన్యాన్ని సాగు చేసిన రైతులకే క్వింటాల్‌కు రూ.500 బోనస్ వర్తించనుంది. ప్రభుత్వం సూచించిన సన్న రకాలు కాకుండా వేరే సన్న రకాలు సాగు చేస్తున్న రైతులకు నిరాశే మిగిలనుంది.

గడువు పెంచాలంటున్న రైతులు....

సన్నరకం సాగు చేస్తున్న రైతులు చివరి సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా తమ పంట వివరాలను ముందుగానే నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించినప్పటికీ, రైతులకు ఆన్‌లైన్ నమోదు పై అవగాహన లేకపోవడం వల్ల సరైన సమయంలో నమోదు చేయలేక పోయారు. నిర్ణయించిన రకాలకే బోనస్ వర్తించనున్నందున రైతులు విత్తన రకం, కొనుగోలు వివరాలు, సాగు విస్తీర్ణం వంటి అంశాలను సరిగ్గా నమోదు చేసుకోవాల్సిన ఉంటుంది. బోనస్ పథకం సన్నరకాల సాగుకు ఊతమిస్తుండటంతో ఈసారి కరీంనగర్ జిల్లాలోనూ సన్న వడ్ల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం రైతులకు ఆన్‌లైన్ నమోదు పై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, గడువును మరికొంత సమయం పెంచాలని రైతులు కోరుకుంటున్నారు.



ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి వరుస దొంగతనాలు...

చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్ అరెస్ట్ వివరాలను వెల్లడించిన పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త: రైళ్లలో ప్రయాణించి పట్టణ ప్రాంతాల్లో బైక్‌లు దొంగిలించి, ఒంటరి మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భవారియ తెగకు చెందిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి వెల్లడించారు. బుధవారం పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షామ్లి జిల్లా కైరాన తహసిల్ జిన్సనా ఠాణా పరిధిలోని ఖన్సూర్ కాల గ్రామానికి చెందిన కలిరామ్, అల్లమోద్దిన్ పూర్ గ్రామానికి చెందిన కపిల్ కలిసి జల్సాల కోసం రైలు మార్గాన ఇతర రాష్ట్రాలకు వచ్చి, రాత్రి సమయాల్లో ఇళ్ల ముందు పార్క్ చేసిన బైక్‌లను దొంగిలించి వాటిపై సంచరిస్తూ ఒంటరి మహిళల మెడలో నుంచి బంగారు ఆభరణాలను అపహరించేవారని తెలిపారు. పెద్దపల్లి, రామగుండం ప్రాంతాల్లో ఇదే పద్ధతిలో పలు నేరాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, తనతో పాటు ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో ఏర్పడిన స్పెషల్ టీమ్ సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా నిందితులు ఉత్తరప్రదేశ్ కు చెందిన భవారియ గ్యాంగ్ సభ్యులుగా గుర్తించి దర్యాప్తు వేగవంతం చేశామని చెప్పారు. బుధవారం ఉదయం పెద్దపల్లి రైల్వే స్టేషన్



వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న కలిరామ్‌ను అదుపులోకి తీసుకుని, అతని నుంచి పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని, పరారీలో ఉన్న కపిల్ కోసం వెతుకుతున్నామని తెలిపారు. ఈ దొంగతనాల కేసును ఛేదించడంలో సమర్థవంతంగా పనిచేసి నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్సై కే. నరేష్, సీసీఎస్ ఎస్సై ఎండీ నసీర్, హెడ్ కానిస్టేబుల్ కే. సుధాకర్, కానిస్టేబుళ్ల కే. ప్రభాకర్, కే. విజయ్ కుమార్, బి. ప్రేమ్ సాగర్‌లను అభినందించారు.

న్యాయపోరాటం ఫలించింది

సాక్ష్యాల సమీకరణతో నేరం రుజువు

కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రాసిక్యూషన్

వాదనలతో కేసును బలోపేతం చేసిన డొంకెన రవీందర్

ఐదుగురికి మూడేళ్ల కఠిన కారాగారం

గోదావరిఖని, ప్రభాత వార్త: గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులకు శిక్ష పడేలా సాగిన న్యాయపోరాటం ఫలించింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, దర్యాప్తులో సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను కోర్టు ముందు పకడ్బందీగా ప్రవేశపెట్టడంలో ప్రాసిక్యూషన్ కీలకంగా వ్యవహరించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ సమర్థవంతమైన వాదనలతో నేరం రుజువు కావడానికి దోహదపడటంతో ఐదుగురు నిందితులకు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష పడింది.ఏడేళ్ల నాటి కేసు.. 2020లో గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలోని సీఎస్పీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద 7.820 కిలోల గంజాయితో ఐదుగురు పట్టుబడ్డారు. గంజాయి కొనుగోలు, విక్రయానికి సంబంధించిన వ్యవహారంలో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తిచేసిన అనంతరం చార్జిషీట్ దాఖలు చేశారు.నిందితులు నేరానికి పాల్పడినట్లు నిరూపించేందుకు ప్రాసిక్యూషన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టింది. దర్యాప్తులో సేకరించిన ఆధారాలను సాక్షుల వాంగ్మూలాలతో అనుసంధానిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ వాదనలు వినిపించారు. ప్రాసిక్యూషన్ వాదనలను పరిగణనలోకి తీసుకున్న పెద్దపల్లి జిల్లా కోర్టు నిందితులు నేరం చేసినట్లు నిర్ధారించింది.ఒక్కొక్కరికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. దీంతో మొత్తం రూ.50 వేల జరిమానా విధించినట్లయింది.

బృంద కృషికి గుర్తింపు..

పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ఏ.ఇంద్రసేనారెడ్డి, కోర్టు కానిస్టేబుల్ అరుగొండ సతీష్‌కుమార్, సీసీఎంఎస్ పి.కోటేశ్వరరావు సాక్షులను కోర్టుకు ప్రవేశపెట్టడంలో సహకరించారు. కేసులో నిందితులకు శిక్ష పడేలా న్యాయపోరాటం చేసిన ప్రాసిక్యూషన్ బృందాన్ని రామగుండం డీఐజీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

మున్సిపల్ ఉద్యోగులపై.. క్రిమినల్ కేసులు నమోదు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న అంతడుపుల భాస్కర్, బోళ్ల సదానందంలపై మరికొందరి ఉద్యోగులపై ఇటీవల రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 2024 సంవత్సరంలో ఆకస్మిక దాడులు నిర్వహించి తనిఖీలలో పలు అవకతవకలు, కొంత నగదు సొమ్ము లభించడంతో ఇక్కడి రికార్డులు వారు తీసుకెళ్లారు. విచారణ అనంతరం జమ్మికుంట మున్సిపాలిటీలో పలు అంశాలలో 32లక్షల 31వేల 685 రూపాయలు ఇతర ఖాతాలలోకి మళ్లించి నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు విజిలెన్స్ అధికారులు రాష్ట్ర మున్సిపల్ శాఖ సిడిఎంఏ డైరెక్టర్ శ్రీదేవికి నివేదిక సమర్పించారు. ఆ వెంటనే స్పందించిన డైరెక్టర్ ఈ నెల 2వ తేదిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బోళ్ల సదానందంను విధుల నుండి టర్మినేట్ చేస్తూ, మరో ఉద్యోగి ఎ భాస్కర్‌తో పాటు మరో ఆరుగురిపై చర్యలు తీసుకోవల్సిందిగా జమ్మికుంట మున్సిపల్ కమీషనర్‌ను అధేశించిన విషయం విదితమే. ఈ మేరకు బుధవారం జమ్మికుంట మున్సిపల్ జి మల్లిఖార్జునస్వామి జమ్మికుంట పోలీసులకు అంతుడుపుల భాస్కర్ 8లక్షల 14వేల పై చిలుకు, బోళ్ల సదానందం 10లక్షల 75వేల పై చిలుకు మొత్తాలను దుర్వినియోగం పాల్పడినారని వీరిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవల్సిందిగా కమీషనర్ జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణగౌడ్ అధేశాల మేరకు ఇద్దరు సబ్ ఇన్స్‌పెక్టర్‌లు, మరికొందరు పోలీస్ సిబ్బంది జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో పలు కోణాలలో విచారణ జరిపినట్లు తెలిసింది. పై ఇద్దరిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు తెలిసింది. ఈ సంఘటన తెలుసుకున్న సదరు ఉద్యోగులు అరెస్టు కాకుండా ముందస్తు అంటిస్పెక్టి బెయిల్ కోసం బయట ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రభాతవార్త విచారణలో వెల్లడైంది. దీనితో జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో భయానక పరిస్థితులు నెలకొన్నాయి.


పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా స్టేషన్ రికార్డులు, రిసెప్షన్ కౌంటర్ పనితీరుతో పాటు బాధితులు, ప్రజల నుంచి సేకరిస్తున్న సిటిజన్ ఫీడ్‌బ్యాక్ వివరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సిసిటీఎన్ఎస్ఈ సాక్ష్యా, సమన్వయ వంటి సాంకేతిక పోర్టల్స్, అప్లికేషన్ల పనితీరును సీపీ ప్రత్యక్షంగా పరిశీలించారు. నేర పరిశోధనలో వేగం పెంచేందుకు, రోజువారీ పోలీసింగ్‌లో పారదర్శకత కోసం ఆధునిక సాంకేతికతను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ సీపీ మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చొరవ చూపాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండా లని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సీఐ బిల్లా కోటేశ్వర్, ఎస్సై సాంబమూర్తి, స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు



అధికారుల నిర్లక్ష్యం

పెద్దపల్లిలో నిరాటంకంగా సాగుతున్న అక్రమ మైనింగ్

శాంతానగర్ రెండో వార్డు వాసి సానికొమ్ము రాంరెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ మట్టి, మొరం తవ్వకాలు, రవాణాపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి స్పందన కరువైందని శాంతానగర్ రెండో వార్డు వాసి సానికొమ్ము రాంరెడ్డి మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని అక్రమ మైనింగ్‌ను కట్టడి చేసేలా సంబంధిత శాఖలను అప్రమత్తం చేయాలని విజ్ఞప్తి చేశారు. గడచిన నెల రోజులుగా పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో ఇష్టానుసారంగా మట్టి, మొరం తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్, రవాణా, పోలీసు శాఖల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసి, వాటి రశీదులను వాట్సాప్ ద్వారా పంపినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. పెద్దపల్లి పరిధిలో రోజువారీగా సుమారు 100 నుంచి 150 ట్రిప్పుల వరకు అక్రమ మట్టి రవాణా యథేచ్ఛగా కొనసాగుతోందని పేర్కొన్నారు. భోంపల్లి, కన్నాల, మద్దికుంట ప్రాంతాల్లో తెల్లవారుజామునే భారీ వాహనాలతో రవాణా సాగుతున్నా పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. రాజకీయ నాయకులు, వారి పీఏల ఒత్తిళ్ల వల్లే అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారని అనుమానం వ్యక్తం చేసిన ఆయన, తన వద్ద ఉన్న ఆధారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు, రవాణా శాఖలు సమష్టిగా పనిచేస్తేనే ఈ అక్రమాలకు బ్రేక్ పడుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు స్వయంగా దృష్టి సారించి ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించాలని, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఔట్‌సోర్సింగ్ పోస్టులపై సమగ్ర విచారణ జరపాలి

రిటైర్డ్ ఉద్యోగులను కొనసాగించే విధానాన్ని విరమించుకోవాలి ఎస్ ఎఫ్ఐ

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: శాతవాహన యూనివర్సిటీలో ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వైస్ ఛాన్సలర్ ఆచార్య యూ. ఉమేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ యూనివర్సిటీలో ఔట్‌సోర్సింగ్ నియామకాలపై అనేక అనుమానాలు ఉన్నాయని, వాటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. 36 మందికి పైగా పోస్టింగ్‌లు ఇచ్చినప్పటికీ సంబంధిత ఉత్తర్వులు, ప్రకటన, నోటిఫికేషన్ జారీ చేయకపోవడంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు. అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ నియామకాలు చేపట్టాలని కోరారు. రిటైర్డ్ అయిన వారిని విధుల్లో కొనసాగించే విధానాన్ని విరమించుకుని, ఖాళీ పోస్టులను నిబంధనల ప్రకారం కొత్త నియామకాలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామని అరవింద్ హెచ్చరించారు. ఔట్‌సోర్సింగ్ నియామకాలపై విచారణ వేగవంతం చేసి, తప్పిదాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్, నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ బోగేష్, నాయకులు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలి

కోరుట్ల, ప్రభాతవార్త : ఈనెల 11 నుండి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ వాయిదా పోరాట ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా జరపాలని సిపిఐ నేత ఏఐటీసీ రాష్ట్ర నాయకులు సుతారి రాములు డిమాండ్ చేశారు. కోరుట్ల డివిజన్లోని సి.ప్రభాకర్ భవన్లో బుధవారం రోజున పోరాట ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నికి 1947 సెప్టెంబర్ 11న పిలుపునివ్వడం జరిగిందని ఈ పోరాటంలో రజాకారులు జమీందారులు భూస్వాములు దేశ్ముకులు వారి ఆగడాలు దుర్మార్గం చర్యలు ఎండగడుతూ జరిగిన పోరాటాల చరిత్ర లికించ దగ్గ అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ పోరాటం మొదలుపెట్టగా జరిగిన ఉద్యమంలో మొట్టమొదటిసారిగా దొడ్డి కొమరయ్యను ఒక తుపాకితో కాల్చి చంపారని వివరించారు. వీరోచిత పోరాటంలో 4500 మంది అమరులైనాం ని 3000 గ్రామాలు రజాకారుల పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచబడిందన్నారు. నేటి కేంద్రంలోని బిజెపి రాచరిక వ్యతిరేక పోరాటాన్ని హిందూ హిందూ ముస్లిం కొట్లాటగా



వక్రీకరిస్తుందని, దీన్ని తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏసుమని గణేష్, సిపిఐ సీనియర్ నేత ఎండి మోలానా, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం, ఏ న్నం రాదా, రామిల్ల రాంబాబు, ఎండి సమీర్, అందే వంశీకృష్ణ, తిప్పర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు



ఘనంగా శ్రీ కాళోజీ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త : తెలంగాణ ప్రజాకవి , తెలుగు రచయిత శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను బుధవారం కోరుట్ల మున్సిపల్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వసంత తిరుమల, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ టి. అరుణ్ కుమార్, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్, వార్డు కౌన్సిలర్, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్



కళాదాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాళోజీ నారా మణి రావు 114 వ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ మాట్లాడుతూ కాళోజీ రచన నా గొడవ పుస్తకం గురించి, ఆయన తెలంగాణ భాష కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఒ గంగా ప్రసాద్, అధ్యాపకులు శ్రీనివాస్, సుబ్రమణ్యం, ప్రసాద్, వంశీ, రాజు, శిరీష్, వందన, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆపదలో ఆపన్నహస్తం

భీమారం, ప్రభాతవార్త: అత్యవసర చికిత్స పొందుతున్న ఓల్పుల పద్మకు రక్తం అవసరం కావడంతో బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సూచన మేరకు మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు దుమాల ఆనంద్ కుమార్ వెంటనే స్పందించి రక్తదానం చేశారు. ఆపద సమయంలో మానవతా దృక్పథంతో రక్తదానం చేసిన ఆనంద్ను కుటుంబ సభ్యులు, ఆసుపత్రి యాజమాన్యం, గ్రామస్థులు అభినందించారు. ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఆనంద్ కోరారు.



చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి కాళోజీ నారాయణ రావు జీఎంలు

రామగిరి ప్రభాతవార్త తెలంగాణ ప్రజల గుండెల్లో చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి ప్రజాకవి, తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ శ్రీ కాళోజీ నారాయణరావు అని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ అన్నారు.బుధవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ కాళోజీ నారాయణ రావు గారి 112వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కొనియాడబడతారని, రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారంగా కవిత్వం రాసిన ప్రజాకవిగా నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు దుగ్యాల తిరుపతి రావు, రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, విభాగధిపతులు బి.టి.మురళీ కృష్ణ, బి.సుదర్శనం, సి.జె.సురేఖ, రవికుమార్, కె.ఐలయ్య, అఫ్సర్ పాషా, ఆర్.రాజేశ్వరి, జి.ప్రశాంత్ జీవన్, తోపాటు వివిధ విభాగాల అధిపతులు,

కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలి ఇంచార్జ్ ఎపిఒ జిఎం

రామగిరి ప్రభాతవార్త కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ అన్నారు.రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య ప్రాంతీయ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాట్మింటన్ పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు దుగ్యాల తిరుపతి రావు, ఎన్. శ్రీనివాస రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పియం యం డి.ఆసిఫ్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బుర్ల సదానందం, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఉద్యోగులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయం

ముత్తారం, ప్రభాతవార్త: గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో భద్రతాభావం కల్పించడమే పోలీసుల ప్రధాన ధ్యేయమని మంథని సీఐ బుద్ధె స్వామి పేర్కొన్నారు. బుధవారం ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్కారం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే తీవ్ర అనర్థాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. తదనంతరం గ్రామంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టి, సరైన పత్రాలు లేని 62 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు విధిగా సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని హెచ్చరించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా నేర కార్యకలాపాలు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్, మంథని ఎస్ ఐ సందీప్కుమార్, రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



విగ్రహాలు తయారీ దారులకు అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని వినాయక తయారీ కేంద్రాల వద్ద వినాయక విగ్రహాలు తయారీ దారులకు డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలు తయారీ దారులు ఖచ్చితంగా విద్యుత్ భద్రతా సూచనలు పాటించాలని, విగ్రహాలు తరలింపు సమయంలో విద్యుత్ లైన్ల దగ్గర ఖచ్చితంగా భద్రతా పాటించి, స్థానిక విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. అవసరమైన చోట ఖచ్చితంగా 1912 కు సంప్రదిస్తే అక్కడి అధికారుల నెంబర్లు తెలియజేయబడునని సూచించారు. తయారీదారులతో విగ్రహాలు ఎత్తు ఎక్కువగా ఉండటం వలన ప్రమాదం జరిగి ఇబ్బంది పడవద్దని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తయారీ దారులు తక్కువ ఎత్తు విగ్రహాలు తయారు చేయాలని, నిర్వాహకులు సహకరించాలని సూచించారు. వీరివెంట బి. అశోక్ ఛీఫ్ ఇంజనీర్, మధుసూదన్ డివిజన్ ఇంజనీర్, రఘుపతి ఏడిఈ, శ్యామ్ ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో నిందితునికి జైలు శిక్ష

కోరుట్ల, ప్రభాతవార్త : చెక్ బౌన్స్ కేసులో నిందితునికి నేరం రుజువు కావడంతో నిందితుడికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 12లక్షల 5వందల జరిమానా విధిస్తూ కోరుట్ల ప్రిన్సిపల్ జూనియర్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట న్యాయమూర్తి కె. పావని తీర్పు వెలువరించారు.కోరుట్ల పట్టణానికి చెందిన ద్యావనపల్లి మహేష్ వద్ద నుంచి అదే పట్టణానికి చెందిన సయ్యద్ హనీఫ్ 2017 సంవత్సరంలో రూ. 7లక్షల 60వేలు చేబదులుగా తీసుకున్నాడు. తీసుకున్న మొత్తాన్ని మూడు నెలల వ్యవధిలో తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చి, గడువు ముగిసినా డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో నిందితుడు సయ్యద్ హనీఫ్ బాధితుడు మహేష్కు ఇచ్చిన చెక్ కూడా బౌన్స్ కావడంతో, మహేష్ యొక్క న్యాయ వాది కడకుంట్ల సదాశివరాజు ద్వారా 2017లో కోరుట్ల న్యాయస్థానంలో ప్రైవేట్ ఫిర్యాదు (సీసీ నెంబర్ 444/2017) దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితుడు సయ్యద్ హనీఫ్కు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష ఖరారైంది. పరిహారం, జరిమానాగా నిందితుడికి మొత్తం రూ.12లక్షల 5వందల జరిమానా విధించారు. ఇందులో సెక్షన్ 357(3) సిఆర్పిసి కింద రూ. 12 లక్షలు ఫిర్యాది ద్యావనపల్లి మహేష్కు నష్టపరిహారంగా చెల్లించాలని, మిగిలిన రూ. 5వందలు ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తి కె. పావని ఆదేశించారు. జరిమానా మొత్తం చెల్లించడంలో విఫలమైతే, నిందితుడు అదనంగా మరో మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో స్పష్టం చేశారు.

గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షునిగా సుమన్



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి అధ్యక్షునిగా ఎలిగేటి సుమన్, ఉపాధ్యక్షులుగా లింగంపల్లి విజయ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూత నంగా ఎన్నికైన సుమన్ మాట్లాడుతూ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్ర మాన్ని ఘనంగా చేపడతామన్నారు. దేవాలయ అభివృద్ధితోపాటు సంఘ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు వడ్లకొండ శ్రీనివాస్, రమేష్, ప్రభాకర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

బయోటెక్నాలజీ రంగంలో పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్

మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన మూడు రోజుల మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్స్ వర్క్‌షాప్



పెద్దపల్లి, ప్రభాతవార్త: బయోటెక్నాలజీ రంగంలో విద్యార్థులు పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో "మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్స" అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ప్రైమర్ బయోటెక్ రీసెర్చ్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ రాజేష్ గౌడ్ గాజుల రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసి విద్యార్థులకు మాలిక్యులర్ బయాలజీకి సంబంధించిన ఆధునిక సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులకు డిఎన్ ఏ ఐసోలేషన్, పిసిఆర్ , ఎస్ డిఎస్ పేజ్, అగరోజ్ జెల్ ఎలక్ట్రోఫోరేసిస్ తదితర ఆధునిక ప్రయోగాత్మక సాంకేతిక విధానాలపై శిక్షణ అందించారు. విద్యార్థులు ఆయా సాంకేతికతలను ప్రత్యక్షంగా ప్రయోగాత్మకంగా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రయోగాత్మక నైపుణ్యాలు విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌ల ద్వారా విద్యార్థులకు పరిశ్రమలు, పరిశోధనా సంస్థల్లో అవసరమైన ప్రాక్టికల్ నాలెడ్జ్, నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. విద్యార్థుల సాంకేతిక, పరిశోధనా సామర్థ్యాలను పెంపొందించేందుకు కళాశాల యాజమాన్యం నిరంతరం ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగాధిపతి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ దోనేటి రవీందర్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి స్రవంతి పాల్గొన్నారు. అలాగే అధ్యాపకులు వసంత, అశ్విని, పవిత్ర, దివ్య జ్యోతి తదితరులు పాల్గొని వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించారు. మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్స్‌పై ప్రత్యక్ష శిక్షణ పొందడం ద్వారా తమకు ఎంతో విలువైన ప్రాక్టికల్ పరిజ్ఞానం లభించిందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్, డైరెక్టర్ అడవల్లి నవత, అకౌంట్ ఆఫీసర్ పడాల పవన్ కుమార్ పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త: డా,,సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సం సెప్టెంబర్ 5 ను పురస్కరించుకొని తేదీ 9/ 9/ 2026 బుధవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీరాముల లక్ష్మణ్, జూలపల్లి మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 21 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీరాముల లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని, వృత్తి నిబద్ధతతో పాఠశాలలోని విద్యార్థులకు విద్యా బోధనతో పాటు నైతిక విలువలను కూడా నేర్పినప్పుడే సమాజంలో ఉన్నతమైన పౌరులుగా వారు తీర్చిదిద్దగలరని,సమాజంలోని సవాళ్లను ఎదుర్కొని ఉన్నత స్థితికి చేరుకుంటారని అదే మన ప్రథమ కర్తవ్యం అని అప్పుడే వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేసినవారం అవుతామని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తేలుకుంట ప్రధానోపాధ్యా యులు కే.రవీందర్, జడ్.పి.హెచ్.ఎస్ పెద్దాపూర్ ప్రధానోపాధ్యాయురాలు రాధుమయి, జడ్పీ హెచ్ఎస్ వడుకాపూర్ ప్రధానోపాధ్యాయులు డి.రమేష్, జడ్పీహెచ్ఎస్ కుమ్మరికుంట ప్రధానోపాధ్యాయులు ర్యాకం మహేష్, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల జూలపల్లి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొండం శ్రీనివాస్ రెడ్డి,తపస్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాయ సంఘం బాధ్యులు గుండవేని జగన్,టి టి యు మండల శాఖ బాధ్యులు గణేష్,పి ఆర్ టి యు జూలపల్లి మండల శాఖ బాధ్యులు బొల్లం ప్రవీణ్ కుమార్,పెంచాల ముత్యంరావు, అలాగే ఉపాధ్యాయులు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

షాప్ వార్షికోత్సవంలో మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం ఎదురుగా గల ఎస్ జిఎం ఫ్యాషన్ వరల్డ్ (రైమండ్స్) షోరూం మొదటి వార్షికోత్సవ వేడుకలను బుధవారం నంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య హాజర య్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, షాప్ నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మంథని నర్సింగ్, నాయకులున్నారు.





ప్రజల పక్షాన నిలిచిన మహాకవి

రామగుండం నగర పాలక సంస్థలో ఘనంగా జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త: తెలంగాణ అంటే కేవలం ఓ భౌగోళిక ప్రాంతం కాదు.. ఓ భాష, ఓ యాస, ఓ జీవన సంస్కృతి. ఆ అస్తిత్వానికి తన అక్షరాలతో గొంతుకనిచ్చిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. తెలంగాణ కోసం సాగిన ఉద్యమాల్లో పాల్గొంటూనే.. తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని తన రచనల్లో ప్రతిబింబించిన కాళోజీ చిరస్మరణీయుడని పేర్కొన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజల బాధను తన బాధగా, ప్రజల ఆకాంక్షలను తన అక్షరాలుగా మలిచిన కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలసాని తిరుపతి, వడ్లూరి రవి, శంకర్ నాయక్, నగర పాలక సంస్థ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, సహాయ కమిషనర్ సంపత్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టీఎంసీ మోనిక, నగర పాలక సంస్థ సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలిచిన కాళోజీ గొంతుక ఎప్పటికీ స్ఫూర్తిదాయకం

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజల పక్షాన నిలిచిన కాళోజీ గొంతుక ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథ పాలకురాలు దీప అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి గ్రంథ పాలకురాలు దీప పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు యునుస్ ఖాద్రి, పాఠకులు, పాఠకురాలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





జగ్గని ఒర్రె పనుల్లో నాణ్యత పై పట్టింపేది?

మల్యాల , ప్రభాతవార్త: మల్యాల మండల కేంద్రంలో గల జగ్గని ఒర్రె సమస్య కు శాశ్వత పరిష్కారానికి రూ,2,46 కోట్ల నిధులతో చేపట్టిన పనులు నాణ్యత లోపించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల అనేక చోట్ల అప్పుడే పగుళ్లు ఏర్పడుతున్నాయి, సిమెంట్ కాంక్రీట్ పనులలో నిబంధనలను పాటించకపోవడం, కనీసం క్యూరింగ్ పనులను కూడా సకాలంలో చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారన్నారు, మల్యాల గ్రామ ప్రజలకు శాశ్వత పరిష్కారానికై రెండున్నర కోట్లతో చేపడుతున్న ఈ పనులు ఇష్టరీతినా చేపట్టడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి జగ్గని ఒర్రె నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు,



వేదపండితునికి ప్రణవ్ పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త: ప్రముఖ వేద పండితుడు గూడ జగదీశ్వర శర్మ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం తమ నాయకుల ద్వారా సమాచారమందుకొన్న హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆయన నివాసానికి వెళ్ళి మృతిగల కారణాలు తెలుసుకొని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణ రెడ్డి ప్రముఖ వేద పండితుడు జగదీశ్వర శర్మ ను ప్రమర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,కాంగ్రెస్ నేతలు గంగాడి తిరుపతి రెడ్డి,చిన్నాల ఐలయ్య,మార్కెట్ డైరెక్టర్ లు సునీల్,సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పోషకాహారమే ఆరోగ్యానికి పునాది

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం రూప్‌నారాయణపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అఫ్రీన్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, తల్లులకు సమతుల్య ఆహారం, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, గుడ్లు, పాలు, పప్పు ధాన్యాలు, ఆకుకూరలు తదితర పోషక విలువలున్న ఆహార పదార్థా లను క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. పోషకాహార లోపా న్ని నివారించడంతో పాటు పరిశుభ్రత పాటించడం, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగోని రమ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జీలుక స్వప్న సంతోష్, అంగన్‌వాడీ టీచర్ అనుష, ఆశా కార్యకర్త, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు, చిన్నారులు, పలువురు పాల్గొన్నారు.

వీసీకి శానిటేషన్ సిబ్బంది కృతజ్ఞతలు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాత వార్త: శాతవాహన యూనివర్సిటీలో గత 15 ఏళ్లుగా శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ జీతాలు పెంచినందుకు వైస్ ఛాన్సలర్ ఆచార్య యూ. ఉమేష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ. క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సతీష్, వైస్ ప్రెసిడెంట్ ఎస్. రమేష్, డి. రాజేందర్, జేడీ. భగవాన్, కె. అమిత్, జేడీ. సునీల్, డి. రాహుల్ పాల్గొన్నారు.



కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మెట్ పల్లి సిఐ కి బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బిఆర్ఎస్ నేతలతో కలిసి బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల ఓ మీడియా కార్యక్రమంలో కేసీఆర్‌పై అభ్యంతరకరంగా, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఆధారాలను పోలీసులకు అందజేశారు. ప్రజా జీవితంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతపై వ్యక్తిగతంగా కించపరిచేలా, హాని కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఫిర్యాదులో పేర్కొన్న తీవిళీ సెక్షన్లు 196, 351(3), 352, 353, 61 కింద కేసు నమోదు చేసి



సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పోలీసులను కోరారు. ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, అంగడి పురుషోత్తం, ఆకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ మండలంలో సరిహద్దు భూముల వివాదం:

మల్లాపూర్ ప్రభాతవార్త : మల్లాపూర్:జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల పరిధిలోని ఓబులాపూర్ గ్రామం, ఓబులాపూర్ తాండా మరియు శ్రీరాంపూర్ గ్రామ సరిహద్దుల్లో ఉన్న ప్రభుత్వ భూముల విషయమై పెద్ద ఎత్తున వివాదం నెలకొంది. తమ గ్రామ శివారులోని భూములను కొందరు అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారంటూ ఓబులాపూర్ గ్రామ పంచాయతీ, అలాగే పాత రికార్డులను కాదని సరిహద్దులను మార్చడం వల్ల తమకు అన్యాయం జరుగుతోందంటూ ఓబులాపూర్ తాండా గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు విడివిడిగా మండల తహశీల్దార్‌కు రాతపూర్వక ఫిర్యాదు సమర్పించారు.

గత 60 ఏళ్లుగా ఆధీనంలో ఉన్న భూములు:

ఓబులాపూర్ మరియు ఓబులాపూర్ తాండా ప్రజాప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం... సదరు వివాదాస్పద భూములు గత 60 సంవత్సరాలుగా గ్రామ ప్రజల ఉపయోగంలో, పశువుల మేత కొరకు బంజరు భూములుగా ఉన్నాయి. అంతేకాకుండా, గతంలో ప్రభుత్వం వీటిని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల కింద కూడా కేటాయించింది. అయితే, ఇటీవల కాలంలో కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలు, తప్పుడు సరిహద్దులతో ఈ విలువైన ప్రభుత్వ భూములను హస్తగతం చేసుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని వారు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయాలి:ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, 1970 నాటి పాత పద్ధతులను కాదని కొత్తగా సరిహద్దులను సృష్టించడం వల్ల ఇరు గ్రామ ప్రజలకు, ప్రభుత్వ ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు వెంటనే క్షేత్రస్థాయికి చేరుకుని పరిశీలన జరపాలని, పాత రికార్డుల ఆధారంగా ఖచ్చితమైన సరిహద్దులను నిర్ణయించి వివాదాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ వినతి పత్రాలు సమర్పించిన వారిలో ఓబులాపూర్ సర్పంచ్ తోట మాధురి, ఓబులాపూర్ తాండా సర్పంచ్ ఎల్. శారద, వన సంరక్షణ కమిటీ (జుళీళీ) చైర్మన్లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇరు గ్రామాల పెద్దలు ఉన్నారు.

కాళోజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : ప్రజాకవి కాళోజి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాకవి, సాహితీవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిలు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, కౌన్సిలర్లు బత్తుల నరేష్, అజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్, కాంగ్రెస్ నాయకులు బర్ల వంశీ, లవ్ కుమార్, మార్గం కిరణ్, శ్రీనివాసరావు, అందె మారుతి, వంగ వేణు, జాజాల రాజగోపాల్, కాసిఫ్, సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చదరంగం పోటీలకు మెట్‌పల్లి విద్యార్థులు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: మండలంలోని వెల్లుల్ల గ్రామంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి చదరంగం సెలెక్షన్స్ బుధవారం నిర్వహించగా..జిల్లా స్థాయి పోటీలకు మెటుపల్లి విద్యార్థులు ఎంపికయినట్లు నిర్వాహకులు తెలిపారు.ఇందులో మెట్పల్లి మండలం లోని ప్రైవేట్,ప్రభుత్వ, రెసిడెన్సీయల్ విద్యార్థులు అండర్ 14,అండర్ 17 విభాగంలో బాలురు, బాలికలు దాదాపు 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు.నిర్వహించిన పోటీలలో అండర్ 17 బాలికల విభాగంలో ప్రహర్షిణి (ఒక్లే స్కూల్) ప్రథమ స్థానం,భావన (జెడ్ పి హెచ్ ఎస్ వెల్లుల్ల)ద్వితీయ స్థానం, అండర్ 17బాలుర విభాగం లో విష్ణు (వివేకానంద విద్యానికేతను)ప్రథమ స్థానం, శ్రీహన్స్ (ఒక్లే స్కూల్)ద్వితీయ స్థానం, అండర్ 14 బాలికల విభాగంలో శివాని (మహాత్మా జ్యోతిభపూలే గురుకులం,చిట్టాపూర్ మెట్ల)ప్రథమ స్థానం,మోక్ష (అక్షర హై స్కూల్)ద్వితీయ స్థానం, అండర్ 14 బాలుర విభాగం లో వేదాంత్ (ఒక్లే స్కూల్)ప్రథమ స్థానం, మహేందర్ (ఒక్లే స్కూల్)ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయికి మండలం నుండి ఎంపికయినట్లు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కొమురయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు వెల్లుల్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మెమెంటో అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, రాజేష్,శివ,మాధవిలత, కార్తీక్,ప్రదీప్,తదితరులు లు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి డివిజన్‌లో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మెట్‌పల్లి డీఎస్పీ ఏ. రాములు సూచించారు. బుధవారం మెట్‌పల్లి సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించరాదని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. డీజే సౌండ్ వల్ల ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించిన ఆయన, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అనంతరం పట్టణ, మండల పరిధిలోని 35 మంది డీజే ఆపరేటర్లు, అల్లర్లకు పాల్పడే అవకాశం ఉన్న యువకులను తహసీల్దార్ ఎదుట రూ.5 లక్షల పూచీకత్తుతో బైండోవర్ చేశారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని వారికి తెలిపారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి సీఐ బి. సురేష్ బాబు, ఎస్సై పి. కిరణ్ కుమార్, పీస్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : పట్టణంలోని 1వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి బుధవారం ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్, షూస్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యలో రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్యపై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ , కౌన్సిలర్లు బత్తుల నరేష్ గుడికందుల అజయ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికేల నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.




తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు రూ.12 కోట్లు మంజూరు

టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త : కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.12 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హైదరాబాద్ నుంచి బుధవారం ప్రకటన విడుదల చేశారు. స్థానిక పత్రికా విలేకరులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడుతూ, కోరుట్ల నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సాతారం పాఠశాల అభివృద్ధికి రూ.12 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. కోరుట్ల నియోజ కవర్గం లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్తులో కూడా అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపురం మండల కేంద్రంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ మాటకు, సాహిత్యానికి, ప్రాంతీయ గుర్తింపునకు ప్రతీకగా నిలిచిన కాళోజీ జన్మదినాన్ని ప్రభుత్వం అధికారికంగా భాషా దినోత్సవంగా ప్రకటించి వేడుకలు జరుపుతుంది. "పుట్టుక నీది కాదు, చావు నీది కాదు, బతుకంతా దేశానికే" అని నినదించి, ప్రజల పక్షాన నిలిచి వారి గొంతుకైన మహాకవి,సాహిత్య మరియు సామాజిక సేవలుతెలంగాణ తొలి దశ ఉద్యమాలకు, ప్రజా పోరాటాలకు కాళోజీ రచనలు బలమైన ప్రతిధ్వనిగా నిలిచాయి.సమాజంలోని అన్యాయాలను, నిరంకుశత్వాన్ని తన పదునైన కలంతో నిర్భయంగా ఎండగట్టారు.తెలంగాణ సాహిత్య వికాసానికి ఆయన చేసిన సేవలు అమూల్యమైనవి అని అన్నారు.ఇక్కడ ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,వార్డు సభ్యులు ముష్కరి రమేష్, అరికుప్పల చిన్న రాజం, ముత్యాల గంగారాజు,ఎం. డి షబ్బీర్, అల్లె లత చంద్రయ్య,కదుర్క లక్ష్మి రాజేందర్,ఏనుగు లక్ష్మి ఏ.వి.ఆర్, కార్యదర్శి గూరుడు శ్రీనివాస్, పంప్ ఆపరేటర్ శేఖర్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లిలో రేషన్ డీలర్ల గోస

50 కిలోల బస్తాలో 3 కిలోల కోత..

దుమ్ము,నూకలు, చెత్తతోనే బియ్యం సరఫరా..

మండలానికి 2380 క్వింటాళ్ల కోటా..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త : పేదల ఆకలి తీర్చే పౌరసరఫరాల వ్యవస్థ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సీరియస్ గా ఉంది.నాణ్యమైన బియ్యం,సరైన తూకంతో ప్రతి కార్డుదారుకు అందాలని ముఖ్యమంత్రి స్వయంగా ఆదేశిస్తున్నారు.కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి దీనికి పూర్తి భిన్నంగా ఉంది.తంగళ్లపల్లి మండలంలో రేషన్ డీలర్ల పరిస్థితి దయనీయంగా మారింది.మండలంలో మొత్తం 34 రేషన్ షాపులు ఉండగా ప్రతి నెలా మండలానికి సుమారు 2380 క్వింటాళ్ల బియ్యం కోటా వస్తోంది.జిల్లా మొత్తం కోటా 69,736 క్వింటాళ్లు..అయితే పై నుంచి వచ్చే బియ్యంలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని డీలర్లు వాపోతున్నారు.గోనె సంచిలో తరుగు డీలర్ కు నష్టంగోడౌన్ నుండి వచ్చే ప్రతి 50 కిలోల బస్తాలో 2 నుండి 3 కిలోల వరకు బియ్యం తక్కువగా వస్తోందని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంటే ప్రతి నెలా మండల వ్యాప్తంగా 200 నుండి 300 క్వింటాళ్ల వరకు తేడా వస్తోందని లెక్కలు చెబుతున్నాయి.ఈ తరుగును డీలర్లు తమ జేబు నుండి భర్తీ చేయాల్సి వస్తోంది.లేదంటే కార్డుదారులతో ఇబ్బందులు తలెత్తుతాయి..దుమ్ము,నూకల బియ్యం:పంపిణీ చేస్తున్న బియ్యంలో నాణ్యత అధ్వాన్నంగా ఉందనే



విమర్శలు ఉన్నాయి.బియ్యంలో దుమ్ము, నూకలు,చెత్త ఎక్కువగా ఉంటోందని నెలల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతోందని లబ్ధిదారులు కూడా అంటున్నారు.దీంతో తీసుకెళ్లిన బియ్యాన్ని మళ్లీ చెరిగి వాడుకోవాల్సి వస్తోందని మహిళలు వాపోతున్నారు.గోడౌన్ లో తూకం వేసి నాణ్యమైన బియ్యం పంపాలిగోడౌన్ నుండి తెచ్చేటప్పుడే బస్తాలు చిరిగిపోయి ఉంటున్నాయి.తూకంలో తేడా వస్తోంది. పై అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు.మాకు జీతం లేదు,కమీషన్ తక్కువ.పైగా తరుగు భారం మా పై పడుతోంది.ప్రభుత్వం వెంటనే గోడౌన్ పాయింట్ లోనే సరైన తూకం వేసి,నాణ్యమైన బియ్యం పంపాలి అని డీలర్లు కోరుతున్నారు.ఈ విషయం పై జిల్లా కలెక్టర్,పౌరసరఫరాల అధికారి స్పందించి తంగళ్లపల్లి మండలంలోని రేషన్ బియ్యం కొలతలపై విచారణ జరిపి డీలర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు..



గ్రామాల్లో సమస్యలకు పరిష్కారం లేదా!

తూతూ మంత్రంగా సర్వ సభ్య సమావేశం

పలు సమస్యలపై సర్పంచుల నిలదీత!

ఇల్లంతకుంట, ప్రభాతవార్త ఇల్లంతకుంట మండల సర్వసభ్య సమావేశం బుధవారం తూతూ మంత్రంగా సాగిందనే విమర్శలు ప్రజల నుండి వినబడుతున్నాయి.గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పలువురు సర్పంచులు అధికారులను నిలదీశారు.వల్లంపట్ల సర్పంచ్ నేరెళ్ల విజయ్ పలు సమస్యల ను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.ముఖ్యంగా రైతులకు ఎదురవుతున్న విద్యుత్ సమస్యను ప్రస్తావించారు.గత కొద్ది రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మండలం లో యూరియా కొరత,సరఫరాపై అధికారులను ప్రశ్నించా రు. పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావే శంలో ప్రజాప్రతినిధులు,అధికారులు సమస్యలపై చర్చించారు. కార్యక్ర మంలో ప్రత్యేక అధికారి రామకృష్ణ,తహసిల్దార్ రాచకట్ల సురేష్,ఎంపీడీవో శశికళతో పాటు జిల్లా,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చిప్పల పెల్లి సర్పంచ్ గా గాడిచర్ల శ్రీనివాస్

ముస్తాబాద్ ప్రభాత వార్త: ముస్తాబాద్ మండలం చిప్పలపెల్లి గ్రామ ఉప సర్పంచ్ గా వున్న గాడిచర్ల శ్రీనివాస్ ను, సర్పంచ్ గా,వార్డు సభ్యులుగా వున్న గాడిచర్ల రామాచంద్రమును ఉప సర్పంచ్ గా బుధవారం నియమించి నట్లు అధికారులు తెలిపారు.గత రెండు



నెలల క్రితం గ్రామ సర్పంచ్ మావెట్టి లక్ష్మణ్ అనారోగ్య కారణాలవలన మృతి చెందగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధి కుంటూ పడకుండా ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు విరబోయిన విజయ,చందన, కొమ్మోట అంజలి,మ్యాకల లింగం, ఎంపిడిఓ లచ్చాలు, ఎంపీఓ వాజిద్, కార్యదర్శి నరేష్, పాల్గొన్నారు.

సాహిత్య రంగానికి కాళోజీ సేవలు చిరస్మరణీయం:

ఎస్పీ మహేష్ బి.గితే

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: తెలుగు భాషా సాహిత్యాలకు ప్రజాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పేర్కొన్నారు. కాళోజీ జయంతి



సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, సీఐలు మధుకర్, మొగిలి, శ్రీలత, ఏవో పద్మ, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 12న జాతీయ మెగా లోక్ అదాలత్

సద్వినియోగం చేసుకోవాలి: ఎస్పీ మహేష్ బి.గితే

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: న్యాయస్థానాల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రాజీపడదగిన కేసులను సామరస్యంగా పరిష్కరించు కునేందుకు ఈనెల 12న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాజీ మార్గమే రాజమార్గమని, చిన్నపాటి వివాదాలతో కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని హితవు పలికారు. న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ఇరువర్గాల వారు వినియోగించుకోవాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే సత్వర న్యాయం చేకూరడమే కాకుండా, కక్షలు సమసిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. స్టేషన్ల వారీగా రాజీపడదగిన కేసులను క్షేత్రస్థాయిలో గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. కోర్టు కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది కక్షిదారులకు అవగాహన కల్పించి లోక్ అదాలత్‌లో కేసులు రాజీ అయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సంబంధిత బాధితులు తమ సమీప న్యాయసేవాధికార సంస్థను గానీ, స్థానిక ఠాణాను గానీ సంప్రదించి వివాదాలను సామరస్యంగా ముగించుకోవాలని సూచించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సిరిసిల్లలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల పోరుబాట

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: గత నాలుగేళ్లుగా నిలిచిపోయిన డిగ్రీ, పీజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ ఆర్ టి ఎఫ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు బుధవారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి యాజమాన్యాలు భారీ మానవహారం నిర్వహించాయి. ఈ సందర్భంగా శాతవాహన డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు, వికాస్ డిగ్రీ కళాశాల చైర్మన్ గుగ్గిళ్ల జగన్ గౌడ్ మాట్లాడుతూ.. 202122 విద్యా సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో అధ్యాపకులకు వేతనాలు, భవనాల అద్దెలు చెల్లించలేక అప్పుల ఊబిలో కూరుకుపోయామని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ ఆందోళనలో నేతాజీ కాలేజీ ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్, డైరెక్టర్ నాయిని జగన్‌మోహన్‌రావు, మహతి కాలేజీ ప్రిన్సిపల్ గెంట్యాల భూమేష్‌తో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త



ఘనంగా శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో చిత్రపటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కాళోజీ తన రచనలు, కవిత్వం ద్వారా సామాజిక పరిస్థితులను ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి పై కాళోజీకి ఉన్న అభిమానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాస చారి, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, డీవైఎస్ఓ రాందాస్, పరిశ్రమల శాఖ జీఎం హన్మంతు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా అల్ఫ్రెడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, కలెక్టరేట్ పర్యవేక్షకులు ఉమారాణి, వైశాలి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలోనీ ఇన్వెస్టిచర్ సెర్మనీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్వెస్టిచర్ సెర్మనీ కార్యక్రమా న్ని పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ హాజరయ్యారు .ఈ సందర్భం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, బాధ్యతతో కూడిన సేవ అని తెలిపారు .పాఠశాలలో ఎన్నుకోబడిన విద్యార్థి నాయకులు క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతతో తమ విధులను నిర్వర్తిస్తూ ఆదర్శంగా ఉండాలని అన్నారు . ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి, హెడ్ బాయ్ , హెడ్ గర్ల్ , స్పోర్ట్స్ కెప్టెన్, వివిధ హౌస్ కెప్టెన్ల కుశుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య ఏజీఎం మధుసూదన్ రెడ్డి , జోనల్ కోఆర్డినేటర్ రాంబాబు, ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు



యూరియా కోసం రైతుల నిరీక్షణ

ఫ్యాక్స్ కార్యాలయానికి తాళం వేసిన రైతులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గాలిపెల్లి గ్రామంలో బుధ వారం రైతులు ఆందోళన చేపట్టారు. యూరియా బస్తాల కోసం



రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో పంటలకు ఎరువు వేసే సమయం దాటిపోతోందని తెలిపారు.యూరియా పంపిణీని జిల్లా యూనిట్‌గా కాకుండా ప్యాక్స్ పరిధిలోని గ్రామాల స్థాయిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.మండల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక యాప్ రూపొందించి, రైతుల సంఖ్యను బట్టి సరిపడా యూరియా బస్తాలను కేటాయించాలని కోరారు.యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను అధికారులు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.సమస్యపై నిరసనగా రైతులు ఫ్యాక్స్ కార్యాలయానికి తాళం వేసి ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రజల్లో చైతన్యాన్ని నింపిన మహనీయులు

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా సామాన్య ప్రజల సమస్యలను, సామాజిక రుగ్మతలను, అన్యాయాలను ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యం



తీసుకొచ్చారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి తన కలం, గళం ద్వారా సామాజిక మార్పు కోసం కాళోజి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సంప్రదాయాలపై కాళోజికి అపారమైన అభిమానం ఉండేదని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ, తెలంగాణ ఉద్యమానికి తన రచనలు మరియు పోరాటాల ద్వారా స్ఫూర్తిని అందించారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మానవతా విలువల పరిరక్షణ కోసం కాళోజి నారాయణరావు జీవితాంతం పోరాడారని అన్నారు. ఆయన రచనలు నేటికీ సమాజాన్ని ఆలోచింపజేస్తూ, ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కాళోజి ఆశయాలను, ఆయన చూపిన ప్రజాస్వామ్య స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అన్నారు. తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజ గౌడ్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజి నారాయణరావుచిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి అదనపు ఎస్పి చేతన్ నితిన్ ఐపిఎన్, పోలీస్ అదికారులు ,సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సాహిత్య సేవలను, ప్రజా సమస్యలపై తన రచనల ద్వారా కల్పించిన చైతన్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన రచనలు సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని అదనపు ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో ఎ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, వేణు, సైదులు, శ్రీధర్,ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్ డ్రైవర్‌కు రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న జగిత్యాల మున్సిపల్ డ్రైవర్ జుట్టు జగన్ కుటుంబానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అండగా నిలిచారు. జగన్ అనారోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా రూ. 3 లక్షల విలువైన ఎల్ ఓ సి మంజూరుకు కృషి చేసి రూ. 3 లక్షల ఎల్ ఓ సి నీ హైదరాబాద్‌లో జగన్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా జగన్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరం అన్నారు. వెంట తాళ్ళ ధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలి

ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షురాలు అరుణ

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



ప్రభుత్వ హామీల అమలు కోసం హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో గురువారం తల పెట్టిన సభలో హైదరాబాద్ ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కే. అరుణ పిలుపుని చ్చారు. బుధవారం జగిత్యాలలో ఆమె మాట్లా డుతూ, టీజీఈజేఏసీ రాష్ట్ర నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస్ రావుల పిలుపు మేరకు జగిత్యాల జిల్లా జేఏసీ నేతలు నాగేందర్ రెడ్డి, రవిబాబు, అమరేందర్ రెడ్డి, వకీల్, తదితర నేతల ఆధ్వర్యంలో జిల్లా నుండి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, టీచర్లు,పెన్షనర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉమ్మడి నారాయణ, కోశాధికారి చిర్ర సతీష్ కుమార్, సభ్యులు భాగ్య,మరియా,పిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొని జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

పద్మశాలి సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్గా బాలె చంద్రశేఖర్, కోకన్వీనర్గా వీరబత్తిని అనిల్ కుమార్, కోశాధికారిగా సింగం గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు సమావేశమై ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చంద్రశేఖర్, అనీల్ కుమార్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి, పద్మశాలి సమాజ సంక్షేమానికి కృషి చేస్తామని వెల్లడించారు. అంతేకాకుండా సంఘ సభ్యుల ఐక్యతతో సేవా కార్యక్రమాలను మరిం త విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్ట నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలె సత్యనారాయణ, సింగం భాస్క ర్, సిరిపురం రాజలింగం, నందగిరి నరసయ్య, బాలె మురళీధర్, వోడ్డేపల్లి శ్రీనివాస్, కుసుమ వినయ్, ఆడెపు జానయ్య తదితరులు పాల్గొ న్నారు. ఇదిలా ఉండగా నూతన ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తంచేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రమాదాల నివారణకు అప్రమత్తతే కీలకం డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ వినియోగం వద్దు ..

ఆర్టీసీ డ్రైవర్లకు జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్ సూచ న.. ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు అప్రమత్తతో విధులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఐపీఎస్ సూచించారు. బుధవారం జగిత్యాల ఆర్టీసీ డిపోలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమంతో పాటు ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థపై ప్రయాణికులకు అపారమైన నమ్మకం ఉందని, సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ చిరునామాగా నిలుస్తోందన్నారు. డ్రైవర్లు విధి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని సూచించారు. బస్సు నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని, రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. వేగం కంటే ప్రయాణికుల ప్రాణాలే ముఖ్యమని, డ్రైవర్లు ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రమాదరహిత సేవలకు సన్మానం ప్రమాద రహితంగా సేవలు అందించిన ఆర్టీసీ డ్రైవర్లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. సురక్షిత డ్రైవింగ్ ద్వారా సంస్థ ప్రతిష్ఠను పెంచడంతో పాటు ప్రయాణికుల ప్రాణాలను కాపాడుతున్న డ్రైవర్ల సేవలను అధికారులు అభినందించారు.

జగిత్యాల వార్త



షాద్‌నగర్ ఎమ్మెల్యేపై జగిత్యాల రూరల్ పిఎస్‌లో బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై అనుచిత,నేరపూరిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ శాసనసభ్యులు కె. శంకరయ్యపై భారత శిక్షాస్మృతి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ పై అసత్య వ్యాఖ్యలు చేయడం తీవ్ర ఖండనీయమని,ఇటువంటి వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పక తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దావ సురేష్, పాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు ఆనంద్ రావు,గంగాధర్, సర్పంచులు సురేందర్,రాజేందర్, సీనియర్ నాయకులు పడిగెల గంగారెడ్డి,అంజన్న,మల్లేశం,సాగర్ రావు, శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు శ్రీరాముల గంగాధర్,చిత్తరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు తిరుపతి,ప్రవీణ్ గౌడ్,గంగారాం,అంజన్న, లక్ష్మణ్ రావులతో పాటు యూత్ ప్రెసిడెంట్ సన్నీత్ రావు,వేణు, చందు, శ్రీపాల్, మోహన్,షఫీ, మహేష్,యోహాన్,రాజేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్,పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో 42 మందికి విజయవంతంగా ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాలలోని లయన్స్ క్లబ్,పద్మశాలి సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 42 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు.అనంతరం వారిని కరీంనగర్‌లోని రేకుర్తి ఆస్పత్రికి తరలించి,ఉచితంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించారు.ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న బాధితులను బుధవారం సురక్షితంగా తిరిగి జగిత్యాలకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండేటి గంగాధర్, ప్రతినిధులు వడ్లగట్ట శంకర్,తాటిపాముల వినోద్ కుమార్, ఎం.కిరణ్ రావు,కే.లక్ష్మీనారాయణ గౌడ్,దోపాటి దేవదాస్,మానపురి శ్రీనివాస్, చిలువేరి రాజ్ కుమార్,శ్యాంసుందర్,కొమ్మినేని మల్లేశం పాల్గొన్నారు.

నర్సింగాపూర్ గ్రామంలో 22 సీసీ కెమెరాలు ప్రారంభించిన జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కుక్కునూరు వంశీ, గ్రామ పాలక వర్గం, దాతల ఆర్థిక సహకారంతో గ్రామం లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన 22 సీసీ కెమెరాలను జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి ప్రారంభించారు. గ్రామం లో శాంతిభద్రతల పరిరక్షణకు,నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని,ప్రజల భద్రత కోసం గ్రామస్తులు,దాతలు ముందుకు వచ్చి వీటిని ఏర్పాటు చేయడం అభినందనీయమని డిఎస్పి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్,రూరల్ ఎస్సై ఉమా సాగర్,గ్రామ ఉపసర్పంచ్,పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం నింపిన కాళోజీ..

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కవిత్వం, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని, ప్రజా అవసరాల కోసం నిరంతరం కృషి చేశారన్నారు. తెలంగాణ



భాష, సాహితీ సేవకు అంకితమయ్యారని, అణిచివేత, అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని అన్నారు. కాళోజి మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవ చేయాలన్నారు.

12న జాతీయ లోక్ అదాలత్.

..న్యాయమూర్తి యశ్వంత్ సింగ్.

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు లలో శనివారం జాతీయ లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి యశ్వంత్ సింగ్ తెలిపారు. ఈ లోకదాలత్ లలో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులు,కుటుంబ తగాదాలకు సంబంధించిన,మోటారు ప్రమాద పరిహారం కేసులు, బ్యాంక్,చిట్ఫండ్ కేసులను ఇరుపక్షాల సమ్మతి తో పరిష్కరించనున్నట్లు తెలిపారు. కక్షి దారులు లోక్ అదాలత్ లను సద్వి నియోగం చేసుకొని వారిపె కేసులను రాజీద్వారా పరిష్కరించు కోవాలన్నారు.రాజీ చేసుకోవాల నుకునేవారు సంబంధిత పోలీసులను, న్యాయవాదులను, న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించాలని ఆయన తెలిపారు. లోక్ అదా లతులలో రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే



సత్వర న్యాయం లభిస్తుందని సమయం, డబ్బు వృధా కాకుండాఉండటంతో పాటు ఇరు పార్టీల మధ్య మంచి వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఈ లోకదాలత్ కు సంబంధించి ఇప్పటివరకు 2600 క్రిమినల్ కేసులు పరిష్కారమైనట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు..

కళాప్రపూర్ణ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఘన నివాళి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

ప్రజాకవి, పద్మవిభూషణ్ నారాయణరావు జయంతి (తెలంగాణ భాషా దినోత్సవం) పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో సి పి గౌస్ ఆలం కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు తెలంగాణ సమాజానికి, తెలుగు సాహిత్యానికి చేసిన విశేష సేవలను కొనియాడారు. "అన్యాయాన్ని ఎదిరిస్తేనే మనిషి" అనే నినాదంతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన మహనీయుడు కాళోజీ అని, ఆయన రచనలు, ఆలోచనలు సమాజానికి నిత్య ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ యాసకు, భాషకు కాళోజీ జీవం పోశారని, ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు



గంజాయి అమ్ముతున్న వ్యక్తికి జైలు శిక్ష...

.కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

గంజాయి అమ్మతూ పోలీసులకు పట్టుబడిన నేరంలో నిందితుడు జంభార్తి ఈశ్వర్ (24)కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి వెంకటేష్ బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... జగిత్యాల పట్టణం తులసి నగర్ కు చెందిన ఈశ్వర్ శుభకార్యాలకు డెకరేషన్ పనిచేసేవాడు. పని సరిగా దొరకకపోవడం డబ్బులకు ఇబ్బంది కలుగుతుండడంతో గంజాయి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలనుకున్నాడు.అందులో భాగంగా 2022 అక్టోబర్ 17న గంజాయి తీసుకొని అమ్మేందుకు మానకొండూర్ చెరువు కట్ట వద్దకు ఉదయం 10 గంటలకు రాగా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. అతని వద్ద కిలోకి పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై మానకొండూరు పోలీసులు కేసు నమోదు చేయగా సిఐ రాజకుమార్ దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను సిఎంఎస్ హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, కోర్టు పిసి మోనిక లు కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి శరత్ వారిని విచారించారు. సాక్షాదారాలు పరిశీలించిన జడ్జి, నిందితుడు ఈశ్వర్ కు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు.

జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ట్రినిటీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త)

కరీంనగర్ సాలేహేనగర్ లోని ట్రినిటీ ది స్కూల్ ఆఫ్ లెర్నింగ్ విద్యార్థులు జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్-2026లో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు కరీంనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యం క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పలు పతకాలు, సర్టిఫికెట్లు సాధించారు. డి. అరిహాన్ రెడ్డి, ఎం.డి. షెరాజ్ అలీ బంగారు పతకాలు సాధించగా, ఆర్. రియాన్ష్ రావు, టి. లావిన్, ఎస్. రోహిత్ రెడ్డి, టి. యువన్ వెండి పతకాలు గెలుచుకున్నారు. అదేవిధంగా బి. అమోఘ, జి. వెంకన్న, బి. మాన్య, పి. దేవాంశ్, టి. అశ్వత్, ఎం.డి. అబ్దుల్ వాహిద్, జి. ఆశిష్, కె. విష్ణేష్, ఎం. అనీష్, ఎం.డి. బసిత్ ఖాన్, జి. నయన్ శివాంశ్, ఎం.డి. రుమాన్ కాంస్య పతకాలు సాధించారు. పథకాలు సాధించిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు కూడా ఎంపికయ్యారు. పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి విద్యార్థులను వారి ప్రతిభ, కృషి అంకితభావానికి అభినందించారు.



పాఠశాల ప్రిన్సిపాల్ రత్నమాల బెహరా సంతోషం వ్యక్తం చేస్తూ, ట్రినిటీ పాఠశాల విద్యార్థులను కేవలం విద్యారంగంలోనే కాకుండా క్రీడలు ఆటలలో కూడా రాణించేలా ప్రోత్సహిస్తూ, వారిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం విజయ స్ఫూర్తిని పెంపొందిస్తుందని అన్నారు

కరీంనగర్ వార్త

ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట అపరిచిత వ్యక్తి మృతి

ఆచూకీ తెలిపాలని పోలీసుల విజ్ఞప్తి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త



:కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అవుట్‌పోస్ట్ గేట్ వద్ద ఒక అపరిచిత వ్యక్తి (సుమారు 4045 ఏళ్లు) మృతి చెంది పడి ఉన్నట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. మృతుడు దాదాపు 45వయస్సు కలిగి ఉన్నట్లు, ధరించిన దుస్తులను రూపురేఖలు నలుపుతెలుపు జుట్టు, మాసిన గడ్డంను గమనిస్తేభిక్షాటనచేసే వ్యక్తిలా అనుమానం కలుగుతుందని తెలిపారు స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, తదుపరి చర్యల కోసం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచారు. మృతుడికి సంబంధించి ఎలాంటి సమాచారం లేదా ఆచూకీ తెలిసినవారు వెంటనే క్రింది ఫోన్ నంబర్లలో సంప్రదించాలని టూ టౌన్ పోలీసులు కోరారు

పేరుకుపోయిన చెత్త తొలగింపు

కొత్తపల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త



చింతకుంట టీఆర్‌కె నగర్ కాలనీలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా, క మ్యూనిటీ హాల్ వద్ద గత కొన్ని రోజు లుగా చెత్త, వ్యర్థాలు పేరుకు పోయి విపరీ తమైన దుర్వాసన రావడంతో కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ పిట్టల సాయి జ్యోతి కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి చెత్తా చెదారాన్ని పూర్తిగా తొలగిం చి శుభ్రం చేశారు . దీంతో స్థానికులు, కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు

తెలంగాణ ప్రజల గుండెల్లో కాళోజి అక్షరాలు

టీజీఎస్ఆర్టిసిలో కాళోజీ జయంతి వేడుకలు

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త



: కాళోజీ రచనల్లోని ప్రతి అక్షరం తెలంగాణ ప్రజల గుండెలలో నిలిచి ఉంటుందని టీజీఎస్ఆర్టిసి కరీం నగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ కొనియ డారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ కరీంనగర్ బస్ స్టేషన్ సమావేశ మందిరములో నిర్వహించిన కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలలో చిత్రపటానికి పూలమాలలు వేశారు. .ఈ కార్యక్రమంలో జోన్ విజిలెన్స్ అధికారి టి.భావావు, ఈడీ సెక్రటరీ పి.శ్రవన్ కుమార్, పీఓ ఎం.సంపత్ కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ పి.రవికుమార్, సూపర్వైజర్ లు ఎన్.శ్రీనివాస్, జి.శ్రీధర్, పి.కిరణ్, వేణుగోపాల్, గీతాకృష్ణ, జోనల్, రీజనల్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



చిగురుమామిడి, ప్రభాత వార్త: సెప్టెంబర్ నెల 12వ తేదీ న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి జగదీశ్వర్ అన్నారు. వారు మాట్లాడుతూ పంతా లు, పట్టింపులకు పోకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అవసరం కొద్దో ఆవేశం కొద్దో పెట్టుకున్న కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసు కోవచ్చని తెలిపారు. ఈ అదాలత్‌లో పాత కేసులు, భార్యాభర్తల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు, కొట్లాటలు, రోడ్డు ప్రమాదాల కేసులు, పేకాట, ఎక్సైజ్ కేసులు, దొంగతనం కేసులు కూడా సామరస్యంగా పరిష్కరి ంచుకోవచ్చన్నారు. పంతాలకు పోకుండా మానసిక ప్రశాంతత కోసం రాజీ మార్గం ఉత్తమమైనదని, సమస్యలు పరిష్కారాల దిశగా ఆలోచన చేయాలని చిగురుమామిడి మండల ప్రజలకు ఎస్సై జగదీశ్వర్ సూచిస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు వెంటనే నిర్మించాలి..

సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి డిమాండ్



ఇల్లందుకుంట, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నుండి పాలకులు పది సంవత్సరాల క్రితం ఇల్లందకుంట మండలంగా ఏర్పాటు చేసినప్పటికీ నేటికీ పక్కా ప్రభుత్వ భవనాలు నిర్మించకపోవడం సిగ్గుచేటని, వెంటనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఇల్లందకుంట మండల కమిటీ సమావేశం తిప్పరపోయిన శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడుతూ నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటంగా కొత్తగా మండలాలు ప్రకటించి విభజించినప్పటికీ నేటికీ ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించకపోవడం పాలకుల దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయం టెంపుల్ కళ్యాణ మండపంలో అసౌకర్యాల మధ్య కొనసాగుతుందని, పోలీస్ స్టేషన్ టిటిడి అతిథి గృహంలో కొనసాగుతుందన్నారు. మండల విద్యాధికారి కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయలు రెండు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో నడపడం సిగ్గుచేటు అన్నారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయం రైతు వేదికలో కొనసాగించడం శోచనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చదువులు చెప్పాల్సిన తరగతి గదుల్లో ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగించడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా కనిపిస్తుందన్నారు. దొరలకు, భూస్వాములకు జాగీర్దార్లకు, జమీందారులకు, వ్యతిరేకంగా నాడు సాగించిన పేద ప్రజల సాయుధ పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమి పేదల పరమైందన్నారు. ఆ పోరాటంలో కులాలకు, మతాలకు ప్రాంతాలకు, అతీతంగా దున్నేవానికి భూమి దక్కాలని పోరాటం నిర్వహిస్తే, ఆ పోరాటంలో ఇసుమంతైన పాత్ర లేని బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు హిందూ, ముస్లిం కొట్లాటగా చిత్రీకరిస్తూ ఉద్యమాన్ని వక్రీకరిస్తున్నాయన్నారు. బిజెపి వక్రభాష్యాలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 11న జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఎం సీనియర్ నాయకులు అఖిలభారత రైతు సంఘం ఉపాధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ సారంపెల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ అనునిత్యం,ప్రజల పక్షాన ఆందోళన పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చెల్వూరి రాము, మండల కమిటీ సభ్యులు కొత్తూరి మల్లయ్య, గ్యారంపల్లి సంతోష్, జముఖం వెంకన్న, రమేష్, వెంకటేశ్వర్లు తో పాటు పలువురు పాల్గొన్నారు.

గద్దర్ వర్ధంతి సభను విజయవంతం చేయండి



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: ప్రజా యుద్ధ నౌక గద్దర్ మూడో వర్ధంతి సభను విజయవంతం చేయాలని తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శనిగరపు బాబ్జి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... ఈనెల 10న హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో ప్రజలను ఉద్యమోన్ముఖులను చేసిన ఘనత గద్దర్‌కే దక్కుతుందన్నారు. గద్దర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, పీడిత ప్రజలు ఉన్నంతకాలం ఆయన జ్ఞాపకాలు, పాటలు ప్రజల గుండెల్లో నిలిచేలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, ఉస్మానియా యూనివర్సిటి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చింతకింది కాశీం, జననాట్య మండలి వ్యవస్థాపక సభ్యులు కామ్రేడ్ సంజీవ్ హాజరవుతున్నట్లు తెలిపారు. వారితో పాటు స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ ఆవునూరు సమ్మయ్య, సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, ప్రజా నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షుడు జీడి సారయ్య, ప్రొఫెసర్ బొరగాల రాజమోహన్ తదితరులు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో కళాకారులు వడ్లకొండ అనిల్ కుమార్, పుల్ల వెంకన్న, రావుల తిరుపతి, ఎర్ర సురేష్, మేకల నవీన్, కడారి రాజకుమార్, బోడ వినోద్, ఆవునూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఓదెలు నియామకం..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మల్యాల గ్రామానికి చెందిన గూడెపు ఓదేలు నియమిస్తూ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల జారీ చేశారు. బుధవారం గూడెపు ఓదేలు కు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గూడెపు ఓదేలు మాట్లాడుతూ నన్ను నియమించిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణకు, నా నియామకానికి సహకరించిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



నల్ల బ్యాడ్జీలతో ఆశా కార్యకర్తల నిరసన



హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండిస్తూ బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆశా కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కదిరే రమేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, రాష్ట్ర యూనియన్ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 8న ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దాంట్లో భాగంగా ఆశాలను హైదరాబాద్ వెళ్లకుండా ఎక్కడికక్కడే నిర్బంధించి పోలీసు యంత్రాంగంతో అక్రమ అరెస్టులు చేశారు. ఒకవైపు ప్రజాపాలన అంటూ... మరొకవైపు నిర్బంధ పాలన కొనసాగించడం సరైనది కాదని, ఇది అప్రజాస్వామికమైన విధానాన్ని, నిర్బంధ పాలనను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని, లేకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి ఆశా వర్కర్లు తగిన బుద్ధి చెప్తారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ మండల అధ్యక్షురాలు తాడూరి లత, కమిటీ సభ్యులు కాలేశ్వరం పుష్పలత, ఎండి. మాదిన, మోషం విజయ లక్ష్మి, గురుకుంట్ల తిరుపతి, చొప్పదండి సునీత, సరిత, అరుణ, శారద పాల్గొన్నారు.



ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు.

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కేంద్రంలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దీనికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నీ సుద్దాల శోభారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో శారీరక దృత్వానికి దోహదపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనేల చూడాలని విజ్ఞప్తి చేశారు.

శివాలయ గుడి నిర్మాణానికి విరాళం

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము మల్లారెడ్డిపల్లి గ్రామ మానేరు వాగు తీరాన మాజీ గ్రామ సర్పంచ్ మ్యాకల ఎల్లారెడ్డి నిర్మించిన శివాలయానికి అదే గ్రామానికి చెందిన ముద్దసాని విద్యాసాగర్ బుధవారం 50, 116 లు శివాలయ కమిటీకి అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.

హుజూరాబాద్ వార్త



ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి

కమలాపూర్: ప్రభాత వార్త. బుధవారం కమలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బాబు మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు కేవలం కవి మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల గొంతుక అని కొనియాడారు. "నా గొడవకే కాదు, నా గోడు కూడా చెప్పుకుంటా" అంటూ జీవితాంతం ప్రజా సమస్యల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి, మండల కార్యాలయ పర్యవేక్షకులు కరణ్ సింగ్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

క్రీడాపోటీలను ప్రారంభించిన చైర్మన్ ప్రశాంత్ కుమార్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో (ఎస్జిఎఫ్) మండల స్థాయి క్రీడా పోటీలను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) ప్రారంభించారు. విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి ఉండాలని ఈ పాఠశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులకు క్రీడల సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగం పొందారని ఆన్నారు.అలాగే క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. మీరందరూ క్రీడల్లో మంచి ప్రావీణ్యం చూపించి మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ హేమలత, ఎస్సై రమేశ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు. ప్రేమలత,శీలత,రేణుక,ప్రవీణ్,శ్రీను,భగత్ తదితరులు పాల్గొన్నారు.

వోకేషనల్ కాలేజీలో షీ టీమ్ అవగాహన సదస్సు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త, సోషల్ మీడియాతో అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలనీ షీ టీమ్ మెంబర్ స్వప్న అన్నారు.కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు షీ టీమ్ మెంబర్ స్వప్న బుధవారం జమ్మికుంట ఒకేషనల్ కాలేజీ నందు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ కాలేజ్ అమ్మాయిలు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల తోటి జాగ్రత్తగా ఉండాలని ఎవరిని కూడా నమ్మి ఫోటోలు పంపకూడదని తెలిపారు.ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీమ్ సెల్ నెంబర్ కు 8712670759 ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అన్నబోయిన రాజేందర్,అధ్యాపకులు సమ్మయ్య, అనిల్, రాజ్ కుమార్, శ్రీవాణి, మోనిక, సతీష్, కిషన్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలు నిర్వహించాలి

పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త: అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా ముగించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా పెద్దపల్లి పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో వినాయక ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ పాల్గొని ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై కమిటీ సభ్యులతో మాట్లాడారు. విగ్రహాలు ఏర్పాటుకు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అనుమతి పొందాలని, ఇతర శాఖల అనుమతులకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రతి వినాయక మండపం వద్ద నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, అగ్నిప్రమాదాల నివారణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసే విద్యుత్ కనెక్షన్లు, వైరింగ్ విషయంలో సంబంధిత శాఖల సూచనలు పాటించాలని



తెలిపారు. ఉత్సవాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర వాహనాలకు మార్గం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. డీజేలు, అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్ వినియోగం, అసభ్యకర కార్యక్రమాలు, మద్యం సేవించి గందరగోళం సృష్టించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని డీసీపీ స్పష్టం చేశారు. వినాయక ఉత్సవాలు భక్తి, సామరస్యానికి ప్రతీకగా నిలిచేలా అన్ని వర్గాల ప్రజలు పరస్పరం సహకరించుకోవాలని అధికారులు కోరారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే నిర్వాహకులు స్వయంగా స్పందించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యం అని, వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలా సహకరిస్తుందని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు నరేష్, మధుకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సొంత ఖర్చుతో విద్యార్థులకు
ప్రత్యేక తరగతి గది ఏర్పాటు

జూలపల్లి,ప్రభాతవార్త: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చేసిన కృషికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ, ఒకటవ తరగతి విద్యార్థులతో పాటు చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేకంగా ఉపయోగపడేలా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సునీత సుమారు రూ. 26 వేల సొంత నిధులతో ప్రత్యేక తరగతి గదిని ఏర్పాటు చేశారు. విద్యార్థులను ఆకట్టుకునే విధంగా గదిలో అందమైన పెయింటింగ్స్, ఆకర్షణీయమైన బొమ్మలతో పాటు ఇంగ్లీష్ పదాలు, ఎక్కాలు తదితర అభ్యసన అంశాలను ఏర్పాటు చేశారు. దీంతో పిల్లలు ఆటపాటలతో పాటు ఆసక్తికరంగా విద్యను నేర్చుకునే అవకాశం కల్పించారు. ఈ ప్రత్యేక తరగతి గదిని కుమ్మరికుంట గ్రామ సర్పంచ్ సూర ప్రభుదాసు, ఉపసర్పంచ్ ఆవుల శ్రీనివాస్, మండల విద్యాధికారి ఎస్. లక్ష్మణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సునీతను అభినందించారు. రాబోయే కొన్ని సంవత్సరాల పాటు ఈ అభ్యసన సామగ్రిని విద్యార్థులు చక్కగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కుమ్మరికుంట ప్రధానోపాధ్యాయులు మహేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సునీత, ఉపాధ్యాయులు బి.ఎన్. స్వామి, ఏ. రాజు, ఏ ఏ పి సి చైర్‌పర్సన్ ఆవుల లక్ష్మీ జగన్, రాధ, సరిత, ఆగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాళోజి జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మండల సమావేశం మందిరంలో కాలేజీ 112 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్ర కుమార్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలిచిన కాళోజీ గొంతుక ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏపీవో మంజుల సీనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు



సామాజిక, రాజకీయ చైతన్యంలో
కాళోజీ పాత్ర మరువలేనిది

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సామాజిక, రాజకీయ చైతన్యంలో కాళోజీ పాత్ర మరువలేనిదని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారికంగా నిర్వహించిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేధాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్య స్ఫూర్తి, ఆయన రచనలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపాయని, ప్రజాకవి కాళోజీ రచనలు, సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని, ముఖ్యంగా యువత కాళోజీ ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



శివనామస్మరణతో మార్మోగిన పెద్దకల్వల..

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: భక్తిశ్రద్ధల నడుమ శివనామస్మరణతో పెద్దకల్వల గ్రామం పులకించింది. పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలోని హనుమాన్‌గుడి ఆవరణలో వెలసిన శ్రీ నర్మదేశ్వర శివాలయ వార్షికోత్సవాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో రుద్రాభిషేకం, గణపతి పూజ, ప్రత్యేక అభిషేకాలు, మండపారాధన, రుద్రహోమం, గణపతి హోమం తదితర విశేష పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



పెద్దపల్లి వార్త



ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ దత్తు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, ఆర్ఐ మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ శ్రీలత, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

పీహెచ్‌డీ అందుకున్న డా॥ చిరుమిల్ల అర్చన రాకేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త: న్యాయశాస్త్రంలో పీ హెచ్ డీ పూర్తి చేసిన డాక్టర్ చిరుమిల్ల అర్చన రాకేష్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. "సెటిల్మెంట్ ఆఫ్ ల్యాండ్ డిస్పుట్స్ ఇన్ ఏడిఆర్ మెథడ్స్ అనే అంశంపై పరిశోధన చేసి,



డాక్టరేట్ పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 85వ కాన్వొకేషన్ వేడుకల్లో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగారం, భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా చేతుల మీదుగా ఆమె పీ హెచ్ డీ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ సభ్యులు ప్రొఫెసర్ బాణాపురం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ చిరుమిల్ల అర్చన గతంలో హైకోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సేవలందించారు. ఆమె తెలంగాణ తొలి టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ సతీమణి. న్యాయశాస్త్రంలో విశిష్ట పరిశోధన పూర్తి చేసి పీ హెచ్ డీ పట్టా అందుకున్న డాక్టర్ చిరుమిల్ల అర్చనకు న్యాయవాదులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

కృష్ణవేణి ఉపాధ్యాయులకు ఉత్తమ పురస్కారాలు

గోదావరిఖని, ప్రభాతవార్త: విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తున్న కృష్ణవేణి పాఠశాలల ఆరుగురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు లభించాయి. టీఆర్ఎస్ఎంఏ-పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా వారు పురస్కారాలు అందుకున్నారు. పురస్కారాలు అందుకున్న వారిలో ఎం. రామకృష్ణ, ఎన్. రాజిరెడ్డి, పి. సత్యనారాయణ, సి. హెచ్. శైలజ, కె. మంజుష, పి. రాంబాబు ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఎస్ పాఠశాలల చైర్మన్ పి. శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ పి. మంజుల శ్రీనివాస్‌రెడ్డి అవార్డు గ్రహీతలను అభినందించారు. ఉపాధ్యాయుల అంకితభావం, బాధ్యతాయుత సేవలను వారు ప్రశంసించారు. మరింత బాధ్యతగా.. పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని అవార్డు గ్రహీతలు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మరింత కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన టీఆర్ఎస్ఎంఏ-పెద్దపల్లి జిల్లా బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.





సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డిలు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నేతృత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సి ఎం ఆర్ ఎఫ్ రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు వడ్నూరి అనుష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, గుర్రం రమేష్, రాపల్లి ఐలయ్య యాదవ్, మహేశుని మల్లేశం, కడారి శంకర్ పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారిగా అంజిత్ కుమార్



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండల వ్యవసాయ అధికారిగా జి అంజిత్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు చొప్పదండి మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన మమత ఫార్మర్ ట్రైనింగ్ సెంటర్ కరీంనగర్‌కు వెళ్లిన నేపథ్యంలో, మమత స్థానంలో అంజిత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ మాట్లాడుతూ, చొప్పదండి మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, శాఖాపరమైన కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు సిబ్బంది, వ్యవసాయ శాఖకు చెందిన పలువురు డీలర్లు, అధికారులు, సిబ్బంది, రైతులు అంజిత్ కుమార్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంజిత్ కు సహకరిస్తామని తెలిపారు.

ఎస్‌జిఎఫ్ క్రీడల ఎంపిక పోటీలు ప్రారంభం

చొప్పదండి,ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి మైదానం లో బుధవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 ఇయర్స్ అండర్ 17 ఇయర్స్ బాలికల వాలీబాల్, కబడి ఖో.ఖో క్రీడల ఎంపిక పోటీలను మండల విద్యాధికారి జి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మండల విద్యాధికారి జి జ్యోతి మాట్లాడుతూ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఎస్.జి.ఎఫ్ మండల సెక్రెటరీ కే కృష్ణ మాట్లాడుతూ ఇక్కడ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు పంపుతామని ఈనెల 16 నుండి కరీంనగర్ లో అంబేద్కర్ స్టేడియంలో జరుగుతాయని తెలిపారు. ఈనెల 11వ తేదీన బాలురకు వాలీబాల్ కబడ్డీ, ఖో.ఖో అండర్ 14 ఇయర్స్, అండర్ 17 ఇయర్స్ విభాగంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థినిలు సుమారు 150 మంది ఈ క్రీడ ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రాజకుమార్, రాజకుమార్, స్నేహలత, స్వప్న,ఆస్మా , విక్రం, కృష్ణవేణి, నిహారిక, కృష్ణవేణి పాల్గొన్నారు.





డీజే లకు అనుమతి తప్పనిసరి

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణం, మండల గ్రామాలలో రానున్న రోజుల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డి జె సౌండ్స్ అసోసియేషన్ నిర్వాహకులను చొప్పదండి పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఎస్ఐ నరేష్ రెడ్డి కౌన్సిలింగ్ చేసారు. సమయపాలన పాటించాలని మరియు ఇతరులకి ఇబంధి కల్గించొద్దని డి జె సౌండ్‌లపై నిషేదాజ్ఞలు ఉన్నాయని ఎవరైనా స్పీకర్లు పెట్టుకోవాలంటే ఏ సి పి రూరల్ ద్వార అనుమతి తప్పనిసరి అని, అనుమతి లేకుండా డీజే పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మండల డీజే అసోసియేషన్ యజమానులతో పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి తేలిపారు.

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలేజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కాలేజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్ కుమార్, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ఉమాదేవి, ప్రార్థన, అనిత, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.



సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

రామడుగు, ప్రభాతవార్త తెలంగాణ తెచ్చిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చావు కోరుకుంటున్నామంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిల్లర భాష మాట్లాడుతూ,. రేవంత్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ గూండాలు కేసీఆర్ ఇంటిపై దాడి చేయడాన్ని ఖండిస్తూ, ఇచ్చిన హామీలు నెరవేర్చని రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ బుధవారం రామడుగు మండలంలోని వెదిర గ్రామంలో జగిత్యాల వెళ్లే రహదారిపై బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేసి, రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రేవంత్ రెడ్డి ల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి గారు సర్పంచులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,పార్టీ అనుబంధ వివిధ విభాగాల మాజీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం


రామడుగు, ప్రభాతవార్త : రామడుగు మండలం వెదిర గ్రామంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ తెలుగు భాష దినోత్సవంను ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు వనజాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా పాఠశాలలో అనేక భాష సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యంగా పిల్లలకు పద్యపఠన పోటీలు నిర్వహించిన అనంతరం బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు యం.వనజాదేవి ఉపాధ్యాయులు ఎ.రాజమోళి యం. ఫ్రేంచంద్రారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





వార్తకు స్పందన

విద్యుత్ తీగలను సరిచేసిన అధికారులు



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతుండటం పరిస్థితిని గ్రామస్తులు వార్త దినపత్రిక దృష్టికి తీసుకురాగా ప్రమాదకరంగా విద్యుత్తు లైన్లు అను శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించిన చొప్పదండి ఎఇ ఆదేశాల మేకు సిబ్బంది వేలాడుతున్న వైర్లను సరిచేసి ప్రమాదాన్ని నివారించారు. గ్రామస్తులు ఎఇకి, విద్యుత్ సిబ్బంది దికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ ట్రస్ట్ చైర్మన్‌గా హన్మంత రెడ్డి ఏకగ్రీవం



చొప్పదండి,ప్రభాతవార్త: పట్టణంలోని సాయిబాబా ఆలయం ట్రస్ట్ చైర్మన్ గా గుర్రం హనుమంత రెడ్డిని బుధవారం ఆలయ ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ 2026 ఏప్రిల్ నుండి 2029 మార్చి వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అధ్యక్షులుగా గుర్రం హనుమంత రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎలిగేటి సుధాకర్, కటకం మల్లికార్జున్, కొల్లూరి ఆనందం, ప్రధాన కార్యదర్శిగా డోలి రాజయ్య, జాయింట్ సెక్రెటరీగా దూస రాము, దూస లక్ష్మీనరసయ్య, గుర్రం చంద్రారెడ్డి, కోశాధికారిగా దండె లింగన్న, కార్యవర్గ సభ్యులుగా సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, కొత్తపల్లి లక్ష్మణ్ బాబు, పిట్టల లచ్చయ్య, తడుపునూరి లక్ష్మయ్య, గుర్రం మల్లారెడ్డి, బ్రాహ్మణపల్లి నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం మద్దుట్ల, సర్వాపూర్ గ్రామాలలో వివిధ కారణాల చేత మృతి చెందిన వారి కుటుంబాలను బుధవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బద్దం తిరుపతి రెడ్డి, గడ్డం జలజ మల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయినిపల్లి మధుసూదన్ రావు, మాజీ కో అప్షన్ అజారుద్దీన్,చాప మహేష్, ఉప సర్పంచ్ రాజు, వెంకటేష్, లింగం, పోతాని శ్రీనివాస్, కట్ట శంకర్, ముత్యంపేట బిఆర్ఎస్ నాయకులు బా సంజీవ్, సర్వాపూర్ నాయకులు తిరుపతి, శేఖర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డిలు పాల్గొన్నారు

సహకార సంఘ సభ్యురాలు మృతి

చొప్పదండి,ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ యొక్క సభ్యురాలు పిట్టల రాజమల్లమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించినందున సంఘం తరఫున రూపాయల 15 వేల ఆర్థిక సహాయం బుధవారం రాజమల్లమ్మ కుమారులు పిట్టల రమణ, తిరుపతి లకు సంఘ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు మారు తిరుపతి రెడ్డి, కొట్టే చంద్రయ్య, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



తడగొండలో తడిపాడి పద్ధతిపై రైతులకు అవగాహన

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తడగొండ గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వరి సాగులో ప్రత్యామ్నాయ తడి మరియు ఆరబెట్టడం (తడిపొడి పద్ధతి) విధానంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ సమన్వయకర్త డాక్టర్ పి. మధుకర్ రావు, రాజన్న సిరిసిల్ల సమన్వయకర్త డాక్టర్ ఆర్. సాయి కుమార్ హాజరై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరి పంటలో నిరంతరం నీరు పెట్టకుండా, 30 సెంటీమీటర్ల పైపును (క్రింది భాగంలో 15 సెం.మీ రంధ్రాలతో) పొలంలో అమర్చి నీటి మట్టాన్ని గమనిస్తూ తడి ఇవ్వాలని వివరించారు. దీనివల్ల నీరు ఆదా అవ్వడమే కాకుండా, పెట్టుబడి ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని



తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లేళ్లలోని బి.జె.ఆర్ వ్యవసాయ కళాశాలకు చెందిన ఐదుగురు వ్యవసాయ పట్టా విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. విద్యార్థులు క్షేత్రస్థాయిలో రైతులకు ఈ తడిపొడి పద్ధతి వల్ల కలిగే లాభాలను, నీటి పొదుపు ప్రాధాన్యతను సులభంగా వివరించారు. ఈ ప్రదర్శనలో స్థానిక రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కాళోజీ ఆశయాలను కొనసాగించాలి..

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ ప్రభాతవార్త

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ తన కవిత్వంతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన అక్షరయోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో



కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు.

.మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

వేములవాడ ప్రభాతవార్త

వేములవాడ మున్సిపల్ లోని 4, 7, 8, 18వ వార్డులతో పాటు తిప్పాపురంలో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ సేవలను వార్డులకే చేరుస్తున్నామని తెలిపారు. వేములవాడ పట్టణం, విలీన గ్రామాల సమగ్ర



అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

కాళోజీ చిత్రపటానికి పూలమాల

వేసి నివాళులు అర్పిస్తున్న తాసీల్దార్

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యలయంతో పాటు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావుజయంతి వేడుకలను అధికారులు, ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా నిర్వహించారు. తాసీల్దార్ కార్యలయంతో తాసీల్దార్ పుష్పలత కాళోజీ నారాయణరావుచిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజీ జయంతిని తెలుగు భాష దినోత్సవంగా జరుపుకుంటామనిఆయన తెలంగాణ భాష అభివృద్ధికి చేసిన సేవలను, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన తీరును గుర్తుజేశారు. సమకాలీన సామాజిక సమస్యలపైనిర్మొహమాటంగా,



నిక్కచ్చిగా కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఆర్ఎస్ఐ శ్యామ్లతో పాటు ఉపాధ్యాయులు, కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి జాతీయ సదస్సు లో పాల్గొన్న నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త

:ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ లో సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జరిగిన ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సులో రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.వరంగల్ లో జాతీయ సదస్సుకు నలుమూలల నుండి వేలాదిగా మాదిగలు, ఎమ్మార్పీఎస్ శ్రేణులు హాజరయ్యారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రుద్రంగి మండలం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లి జాతీయ సదస్సును విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. సుదీర్ఘంగా 30 సంవత్సరాల పోరాట ఫలితమే వర్గీకరణ సాధించుకున్నాం, ఇతర సామాజిక అంశాల పట్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. ఎమ్మార్పీఎస్ మండలాలలో మరియు



జిల్లాలలో నూతన అధ్యక్షులను నియమించుకొని అక్టోబర్ 7న ఆంధ్రప్రదేశ్ అమరావతిలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దయ్యాల నారాయణ, సీనియర్ నాయకుడు నరేష్, హనుమంతు లక్ష్మీరాజం, జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బిక్షపతి, ఎమ్మెస్సీ జిల్లా ఇంచార్జ్ కానాపురం లక్ష్మణ్, అడ్వకేట్ బొడ్డు నరేష్, రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్, లక్ష్మణ్, సామెల్ తదితరులు

వేములవాడ వార్త



వైభవంగా శ్రావణ మాస శివరాత్రి వేడుకలు..

వేములవాడ ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాస శివరాత్రిని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటల 30 నిమిషాల నుంచి స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ గణపతి స్వామివారికి అథర్వశీర్ష పారాయణ సహిత మహాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారి సన్నిధిలో విశేష కుంకుమార్చనలు చేపట్టారు.సాయంత్రం 6 గంటలక 5 నిమిషాలకు 11 మంది వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య 365 జ్యోతులు వెలిగించి మహాలింగార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఆగమశాస్త్ర సంప్రదాయాల ప్రకారం అర్చకులు, వేదపండితులు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రావణ మాస శివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంది.



ఫిజియోథెరపీ డాక్టర్‌కు సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త : జాతీయ ఫిజియోథెరపీ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ డాక్టర్ కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ డాక్టర్లు పేషెంట్లకు ఎంతోగాను పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి జిల్లా అధ్యక్షులు కోటేష్ కుమార్, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

కట్టెకోల లక్ష్మణ్ న్యాయవాది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా విఫలం అయ్యిందని బి ఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు కట్టే కోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కక్షపూరిత రాజకీయాలకు తెరలేపుతున్నారని ఇది ప్రమాదకరమని అన్నారు. ప్రజా సమస్యలు, విద్యార్థులు, యువత, సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం లేదు అని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం రానుందని కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

వెంకటాపూర్-ఆరెంద రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి

విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



మంథని రూరల్ ప్రభాతవార్త: వెంకటాపూర్ అరెందా రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని అదేవిధంగా పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం మంథని మండలంలోని ఖాన్‌సాయిపేట, భట్టుపల్లి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వెంకటాపూర్, మల్లారం, ఆరెంద , స్వర్ణపల్లి పాఠశాలలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిపై సంబంధిత అధికారులను, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంకటాపూర్ నుంచి ఆరెంద వరకు ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రహదారిపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో మంజూరైన అదనపు తరగతి గది నిర్మాణాన్ని నెల రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల్లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులు కొత్తగా కల్పించిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీజ రెడ్డి, ఎం.పి. ఓ.షబ్బీర్ పాషా, ఏఈ పి.ఆర్. జగదీశ్,సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.



తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

మంథని ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత నేత గడ్డం ప్రసాద్ పై ఎంఎల్సీ తాతా మధు అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ లు అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలనివారు వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ మొదటి నుంచి దళితుల పట్ల చులకన భావన ఉందని స్పీకర్ ను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ పెంటరి రాజు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య, సీనియర్ నాయకులు పేరవేని లింగయ్య, జంబోజు సమ్మయ్య, తోకల మల్లేష్, ఎరుకల రమేష్, ఆకుల శ్రీనివాసు, పెట్టం రామస్వామి, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు



ఛలో అసెంబ్లీ ముట్టడి అడ్డుకున్న పోలీసులు

మంథని రూరల్ ప్రభాతవార్త: మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి అని అసెంబ్లీ ముట్టడి చేయాలని సర్పంచ్ జేఏసీ ఆదేశాల మేరకు ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను . మంథని పోలీసులు బుధవారం ముందస్తు అరెస్ట్ చేశారు .ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ సర్పంచ్ జేఏసీ అధ్యక్షులు కనవేన శ్రీనివాస్. కాకర్ల పల్లి సర్పంచ్ కనవే కొమురయ్య. గాజులపల్లి సర్పంచ్ కరెంగుల సుధాకర్. మల్లెపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల తిరుపతమ్మ. రవి మంథని పోలీసులను తెల్లవారుజామున అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కనవేన శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పటికైన రేవంత్ ప్రభుత్వం మంత్రి వర్గం కళ్ళు తెరవాలి. మాటలు చెప్పటం తప్ప గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులు ఇవ్వటంలో విఫలం అయ్యారు. అంతే కాకుండా కొత్తగా ఎన్ని కైన సర్పంచ్ల 9 నెలలు గడిచిన స్టేట్ నుండి వచ్చే నిధులు ఇవ్వకపోవడం సిగ్గు చేటు అని తీవ్రంగా ఖండించారు.

భూమి రీ సర్వే పనులను పరిశీలన

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో జరుగుతున్న భూమి రీ సర్వే పనులను బుధవారం గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియలో భాగంగా అధికారులు, సర్వే సిబ్బంది చేపడుతున్న పనుల పురోగతిని ఆమె తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు మాట్లాడుతూ భూముల వివరాల నమోదు, హద్దుల నిర్ధారణ వంటి అంశాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీసర్వే పనులను పారదర్శకంగా, సమగ్రంగా చేపట్టాలని సూచించారు. గ్రామంలో రీ సర్వే పనులు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల ఫోరం ముత్తారం మండల అధ్యక్షునిగా కుక్కల చంద్రమోళి

ముత్తారం, ప్రభాతవార్త: తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం ముత్తారం మండల అధ్యక్షునిగా కుక్కల చంద్రమోళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఫోరం పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి తపట్ల మోహన్ ఆధ్వర్యంలో ముత్తారం మండల వార్డు మెంబర్స్ ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుక్కల చంద్రమోళి, కార్యదర్శిగా దొడ్ల కమలాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మల్యాల లక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కుక్కల చంద్రమోళి మాట్లాడుతూ తనను వార్డుల సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి వార్డు సభ్యుడికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. వార్డు సభ్యుల హక్కులు, విధులు, అధికారాల పరిరక్షణకు కృషి చేస్తూ ఫోరంను బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని వార్డు సభ్యులందరూ కలిసి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.





మంథని వార్త



పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే సర్వేకు సహకరించాలి

మంథని ప్రభాతవార్త : జాతీయ గణాంకశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)2026లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మంథని పట్టణంలో సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మంథని ఆర్డీవో సురేష్, తహసీల్దార్ ఆరిఫోద్దిన్, ఎంపీడీవో శ్రీజ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ శారదలను కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు. దేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి సందేహాలకు తావులేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని డివైస్ఓ వెంకటేశ్వర్లు, మంథని ఎంపీఎస్ఓ సంధ్యారాణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

యువతలో ప్రశ్నించే తత్వమే ప్రజాస్వామ్యానికి అసలైన పునాది

ముత్తారం, ప్రభాతవార్త: యువతలో ప్రశ్నించే తత్వమే ప్రజాస్వామ్యానికి అసలైన పునాది అని ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముత్తారం ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ స్పష్టం చేశారు. బుధవారం ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో జరుగు తున్న అన్యాయాలను చూసి మౌనంగా ఉండకుండా, వాటిని ప్రశ్నించి ఎదుర్కొనే ధైర్యాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని అన్నారు. కాళోజీ నారాయణరావు తన రచనలు, కవిత్వం ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి, సామాజిక సమస్యలపై తనదైన శైలిలో గొంతెత్తిన మహోన్నత ప్రజాకవి అని పేర్కొన్నారు. కాళోజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాళోజీ ప్రసిద్ధ భావాన్ని గుర్తుచేస్తూ "ప్రశ్నించడమే ప్రజాస్వామ్యానికి పునాది" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. కాళోజీ సాహిత్యం యువతలో సామాజిక స్పృహ, బాధ్యత, చైతన్యాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళల భద్రత, హక్కులపై అవగాహన సదస్సులు

గొల్లపల్లి, ప్రభాతవార్త: మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్, రంగధాముని పల్లి గ్రామాల్లో మహిళలు, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. తిరుమలాపూర్‌లోని వెంకటేశ్వర గ్రామైక్య మహిళా సంఘం సభ్యులకు, రంగధాముని పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహిళా సాధికారత సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, హక్కులు, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబనకు అందుబాటులో ఉన్న పథకాలపై వివరించారు. బేటీ బచావో-బేటీ పడావో బాలికల విద్య ప్రాముఖ్యత, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, మొబైల్ అడిక్షన్, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు.పోక్సో, గృహహింస నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, పోష్ యాక్ట్, పీసీపీఎన్‌డీటీ యాక్ట్ తదితర చట్టాలపై వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లను కూడా వివరించారు.సఖి కేంద్రం 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ 1930, వయోవృద్ధుల హెల్ప్‌లైన్ 14567, డ్రగ్స్‌కు సంబంధించిన సహాయం కోసం 14446 నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. మహిళల అభివృద్ధి, భద్రత, స్వయం సాధికారత లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది స్వప్న, గౌతమి తెలిపారు. కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సీసీ సభ్యులు, వీఓ సభ్యులు, సఖి బృందం, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.





అంకిత సేవలకు గుర్తింపు

ధర్మపురి, ప్రభాతవార్త: విద్యార్థుల ఉన్నతికి నిరంతరం శ్రమిస్తూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్న పలువురు ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపు లభించింది. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల ను మెరుగుపరుస్తోందన్నారు.అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు అందించిన సేవలను గుర్తుచేశారు. మండల విద్యాధికారిణి సీతాలక్ష్మి మాట్లాడుతూ ఎస్సెస్సీ ఫలితాల్లో మండలం 98 శాతం ఉత్తీర్ణత సాధించిందని, బాసర ట్రిపుల్ఐటీలో మూడు సీట్లు సాధించామని తెలిపారు. అలాగే విద్యార్థుల నమోదు 20 శాతం పెరిగిందని, ఈ ప్రగతికి ఉపాధ్యాయుల కృషి దోహదపడిందన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు

పెగడపల్లి, ప్రభాతవార్త: మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి జగిత్యాల న్యాయస్థానం రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నామాపూర్ గ్రామానికి చెందిన జొన్నల ప్రకాష్‌రెడ్డి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. దీంతో మోటార్ వెహికల్స్ యాక్ట్ సెక్షన్ 185 కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.కేసును విచారించిన న్యాయస్థానం బుధవారం రెండు రోజుల జైలు శిక్ష విధించింది. దీంతో నిందితుడిని జగిత్యాల స్పెషల్ సబ్ జైలుకు తరలించారు. కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి శిక్ష పడేలా కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ ప్రవీణ్‌ను ఎస్ఐ కిరణ్‌కుమార్ అభినందించారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్ఐ సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త: మండలంలోని కమలాపూర్ మండల పరిషత్ ప్రౌఢమికో న్నత పాఠశాలలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు 112వ జయంతి వేడుకల్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు ఎ. మహేష్ మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరించిన అనన్య యోధుడు కాళోజీ అని, తెలంగాణ భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.



పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ..

నకిలీ ధ్రువపత్రాలతో ఇంటి రిజిస్ట్రేషన్

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.....

గొల్లపల్లి, ప్రభాతవార్త : పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ ధ్రువపత్రాలు-స్టాంపులతో ఇంటిని రిజిస్ట్రేషన్ చేసిన ఘటన మండలంలోని తిరుమలాపూర్ (పీడీ) గ్రామంలో ఆలస్యంగా వెలుగుచూసింది.గ్రామానికి ఉపాధి నిమిత్తం వచ్చి కొన్నేళ్లుగా నివాసముంటున్న గొలుసుల రాములు ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకుని 3122/2లో నివసిస్తున్నాడు. ఇటీవల ఆ ఇంటిని గ్రామానికి చెందిన గండికోట లక్ష్మణ్‌కు విక్రయించాడు రిజిస్ట్రేషన్ సమయంలో పంచాయతీ కార్యదర్శి సంతకంతో ఇంటి ధ్రువీకరణ పత్రం, ఇంటి పన్ను రసీదును సమర్పించి రిజిస్ట్రేషన్ చేశాడు.రిజిస్ట్రేషన్ అనంతరం కొనుగోలు చేసిన వ్యక్తి అట్టి రిజిస్ట్రేషన్ పత్రాలను గ్రామపంచాయతీ కార్యదర్శికి సమర్పించగా, వాటిని పరిశీలించిన కార్యదర్శి తన సంతకం ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. అంతేకాకుండా అట్టి ఇంటి పన్ను రసీదు నంబర్‌ను పరిశీలించగా అది గతేడాది ఆగస్టులో జారీ చేసిన నీటి పన్ను రసీదుకు సంబంధించినదిగా గుర్తించారు.ఈ వ్యవహారంపై ఫోర్జరీ సంతకాలతో ధ్రువపత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్‌కు పాల్పడిన ఇరువురిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి తిరుపతి తెలిపారు.

భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత

రైస్ మిల్లుపై పౌరసరఫరాల శాఖ అధికారుల ఆకస్మిక దాడి

250 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం మిల్లు సీజ్..

వాసవి ట్రేడర్స్‌కు సరుకు తరలింపు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ రేషన్ బియ్యం నిల్వలను పౌరసరఫరాల శాఖ అధికారులు బుధవారం పట్టుకున్నారు. పట్టణంలోని కనకదుర్గ ట్రేడర్స్ రైస్ మిల్లులో నిబంధనలకు విరుద్ధంగా ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని నిల్వ చేసినట్లు పక్కా సమాచారం రావడంతో అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో మిల్లు ప్రాంగణంలో దాచిన సుమారు 220 నుంచి 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పంచనామా నిర్వహించి మిల్లును సీజ్ చేశారు. పట్టుబడిన బియ్యాన్ని తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు భద్రపరచడానికి (సేఫ్ కస్టడీ) స్థానిక వాసవి ట్రేడర్స్‌కు తరలించినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్ఓ) బుచ్చిబాబు వెల్లడించారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేసినా, రీసైక్లింగ్ పేరిట దందా నడిపినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా డీఎస్ఓ హెచ్చరించారు. బాధ్యులపై నిత్యావసర వస్తువుల నియంత్రణ చట్టం (ఈసీ యాక్ట్) కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో డీటీవో సత్యనారాయణ, పౌరసరఫరాల శాఖ అధికారిణి రజిత తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రులు శాంతి యుతంగా జరుపుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని సిరిసిల్ల డిఎస్పి కత్రోజు నాగేంద్ర చారి సూచించారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రవాణాకు,అత్యవసర వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని,కేవలం పోలీస్ అనుమతితో సౌండ్ సిస్టం అనుమతినిస్తామన్నారు. మండపాల వద్ద ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ధర్మపురి వార్త



వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

ధర్మపురి, ప్రభాతవార్త: వినాయక నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని సిఐ రాం నర్సింహారెడ్డి అన్నారు. వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై ధర్మపురి పోలీస్‌స్టేషన్ కార్యాలయం లో మున్సిపల్ పాలకవర్గం, అధికారులతో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండపాల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి మండపాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని వివరించారు..ఈ విషయంలో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు సహకరించాలని కోరారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే నిమజ్జనం రోజు పోలీసుల సూచనలు పాటిస్తూ,భారీ విగ్రహాలను నిర్దేశిత మార్గంలో తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సదాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభం

గొల్లపల్లి, సెప్టెంబర్ 9: మండలంలోని చిలువకోడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండల విద్యాధికారి చెరుకు రాజన్న పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు అండర్14 విద్యార్థులకు వివిధ క్రీడా విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గురువారం బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. శుక్రవారం బాలబాలికలకు అథ్లెటిక్స్ విభాగంలో ఎంపిక పోటీలు జరుగుతాయని తెలిపారు.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు సెప్టెంబర్ 25న జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దేవాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త: శ్రావణ మాసం బుధవారం కావడంతో ధర్మపురి క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు మొదటగా గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి, అనంత రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. అను బంధ దేవాలయాల్లోని స్వామి వార్లను సైతం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లిం చుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరా లు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.



జలాశయాల కాలుష్య నివారణకు మట్టి విగ్రహాల వాడకం తప్పనిసరి

పెద్దపల్లి కలెక్టరేట్‌లో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ పోస్టర్ విడుదల

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జలాశయాలు కాలుష్యానికి గురికాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మట్టి వినాయక విగ్రహాలనే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో పర్యావరణ హిత ఉత్సవాలపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నీటి వనరులు దెబ్బతినకుండా ఉండేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2,000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాల వినియోగంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్ తరాలకు



స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి అందరూ కలిసికట్టుగా పర్యావరణహిత పద్ధతులను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీపీసీబీ అసిస్టెంట్ సైంటిస్ట్ ఈ. కనకజ్యోతి, ఏవో పెద్దపల్లి బి. ప్రకాష్, సూపరింటెండెంట్ కోటేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ నెలాఖరులోగా స్త్రీ నిధి రికవరీని 90 శాతానికి పెంచాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: స్త్రీ నిధి రికవరీ శాతాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన స్త్రీ నిధి జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ నెలాఖరులోగా రికవరీని 90 శాతానికి, తద్వారా 95 శాతానికి చేర్చాలని, అదేవిధంగా రుణాల పంపిణీని 100 శాతానికి తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. మన స్త్రీ నిధి యాప్ వినియోగాన్ని క్షేత్రస్థాయిలో తప్పనిసరి చేసి ప్రతి లావాదేవీని డిజిటలీకరించాలని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత, సుస్థిర జీవనోపాధుల ఏర్పాటుకు స్త్రీ నిధి రుణాలను సమర్థవంతంగా వినియోగించుకునేలా తగిన మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు. రికవరీలో వెనుకబడిన జూలపల్లి, ఎలిగేడు, పాలకుర్తి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్ మండలాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి సహకారం అందిస్తూనే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్డీవో కాలిందిని, సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి అధికారులు, సిబ్బంది, జిల్లా సమాఖ్య ఓబీలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాకవి కాళోజీ ఆశయ సాధనే ప్రజలకు అందించే నిజమైన నివాళి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రజాకవి కాళోజీ ఆశయ సాధనే ప్రజలకు అందించే నిజమైన నివాళి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ యాస, భాషలో సామాజిక అంశాలను తన రచనల ద్వారా ప్రజలకు చేరువ చేసి, వారిలో చైతన్యం కలిగించిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. కాళోజీ కేవలం కవి మాత్రమే కాకుండా, సామాన్య ప్రజల సమస్యలను తన రచనల ద్వారా బలంగా వినిపించిన ప్రజా గొంతుకగా నిలిచారని తెలిపారు. సామాన్యుడి భాషలో సామాన్యుడి జీవితాన్ని, సమస్యలను ప్రతిబింబిస్తూ సామాజిక అన్యాయం, అసమానతలు, దోపిడీ, నిరంకుశత్వాన్ని ప్రశ్నించే చైతన్యాన్ని కాళోజీ తన రచనల ద్వారా కలిగించారని పేర్కొన్నారు. నా గొడవ వంటి రచనలు ఆయన ప్రజా చైతన్యానికి ప్రతీకలుగా నిలిచాయని తెలిపారు. ప్రజా సేవ, సాహిత్యం, సామాజిక చైతన్యానికి కాళోజీ చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను పద్మవిభూషణ్ పురస్కారంతో సత్కరించిందని తెలిపారు. కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల సమస్యలను



ఓపికగా వినడం, బాధితులకు న్యాయం చేయడం, బలహీన వర్గాలకు అండగా నిలవడం, విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో వ్యవహరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రజల కోసం ప్రశ్నించిన కాళోజీ కలం మనకు స్ఫూర్తి అయితే, ప్రజల భద్రత కోసం పనిచేసే మన యూనిఫామ్ ప్రజలకు నమ్మకానికి ప్రతీకగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరింత చేరువగా, బాధ్యతాయుతంగా, మానవీయ దృక్పథంతో పోలీసింగ్ అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏవో శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు భీమేశ్, శ్రీనివాస్, ఆర్ ఐలు శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆర్ ఎస్ ఐలు ప్రవీణ్, శివ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అబద్దాలకు కేరఫ్ అడ్రస్ కౌశిక్ రెడ్డి..

కాంగ్రెస్ నేత ఓదితల ప్రణవ్

దళితబంధు సొమ్ములు.. ఒక్క రూపాయి వాపస్ పోలేదు..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: నాటి నుండి నేటి వరకు అటు దేశంలోను, ఇటు రాష్ట్రంలోను దళితుల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ జీవితలక్ష్యం.. అలాంటిది దళితబంధు నిధుల విషయంలో దళితులను మోసం చేసి వారికి నిధులు రాకుండా అడ్డుకుని, వచ్చిన సొమ్ములు వాపస్ పోయాయని, అబద్దాల మాటలతో



కాలగడుపుతున్న హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట్రంలో అబద్దాలకు కేరఫ్ అడ్రస్‌గా మారాడని, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓదితల ప్రణవ్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. బుధవారం జమ్మికుంట మండల కేంద్రంలోని ఎంపిఆర్ గార్డెన్‌లో దళితబందు లబ్దిదారుల ఆత్మీయ సమ్మేళనానికి ప్రణవ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. దళితబంధు రెండోవ విడుత నిధుల విడుదలలో ఆనాడే సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి ఆగిపోయిన నిధులు వారి అకౌంట్లలోనే భద్రంగా ఉన్నాయని, ఒక్క రూపాయి కూడా వాపస్ పోలేదని ఈ నిధులపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కొత్త డ్రామాలకు తెరలేపుతూ, దళితబంధు లబ్దిదారుల అకౌంట్‌లలో ఉన్న 50కోట్ల రూపాయల నిధులు వెనెక్కి తీసుకురాన్న మాటల్లో ఎంతమాత్రం నిజంలేదని ప్రణవ్‌బాబు తేల్చిచెప్పారు. అబద్దాలు లేని ఉన్నట్లుగా చిత్రకరించి చిత్రాలు, 33నెలలుగా నియోజకవర్గంలో మూడు తట్టల మన్ను ఎక్కడ పోయకుండా కాలం గడిపిన శాసనసభ్యుడు కౌశిక్‌రెడ్డేనన్న నగ్న సత్యం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు తెలుసని, ప్రజలు అందరి పనితీరును గుర్తిస్తున్నారని ప్రణవ్ బాబు అన్నారు. దళితబంధు లబ్దదారులకు నిధులు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, అతి త్వరలో నిధులు విడుదల చేస్తామని ఈ కార్యక్రమంలో ప్రణవ్ బాబు దళితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, రాష్ట్ర ప్రచార కమిటీ నాయకులు సాయిని రవి, సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, పర్శురాం రావు, మున్సిపల్ కౌన్సిలర్ చంద రాజు, దిడ్డి రాము, నాయకులు పర్లపల్లి నాగరాజు, శనిగరపు తరుణ్, కాంగ్రెస్ ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు పాతకాల అనిల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దొడ్డె సదానందం, దళితబంధు సాధన కమిటీ నాయకులు, ఐదు మండలాల నాయకులు పాల్గొన్నారు.



గవర్నర్ చేతుల మీదుగా లింగారెడ్డికి డాక్టరేట్

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త ; ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాద్ లో జరిగిన 85 వ స్నాతకోత్సవంలో , తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా లింగారెడ్డి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మాచనపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డి, ఉస్మానియా విశ్వ విద్యాలయం, కామర్స్ విభాగంలో " కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార సంస్థలలో ఆర్థిక సాంకేతిక సేవలు" అనే అంశం పై ఆచార్య కనుకుంట్ల శంకరయ్య ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు గాను, విశ్వ విద్యాలయం ప్రకటించిన డాక్టరేట్ పట్టా ను మంగళవారం జరిగిన స్నాతకోత్సవంలో, విశ్వ విద్యాలయం ఛాన్సలర్ అయిన రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా లింగారెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో, భారత్ బయోటెక్ డైరెక్టర్,ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణా ఎల్లా, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి , ప్రొఫెసర్ పాట్రిక్ అంటోని, ప్రొఫెసర్ శేఖర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ విశిష్ట ఘనత సాధించిన డాక్టర్ లింగారెడ్డిని ఈ సందర్భంగా, సహ అధ్యాపకులు గ్రామస్తులు అభినందించారు.

కరీంనగర్ జిల్లా కాటన్ మిల్లర్స్.. వెల్ఫేర్ ఆసోసియేషన్ అధ్యక్షునిగా.. బచ్చు భాస్కర్



జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: ఉమ్మడి కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు భాస్కర్‌ను బుధవారం కరీంనగర్‌లో జరిగిన కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో బచ్చు భాస్కర్‌ను ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ప్రస్తుత అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కాటన్ పరిశ్రమ రంగంలో బచ్చు భాస్కర్‌కు అపారమైన అనుభవం, సమయస్ఫూర్తి, నిబద్దతతో పాటు రైతాంగం, కార్మికుల స్థితిగతులు, పంటల దిగుబడులపై భాస్కర్ అనుభవం గల వ్యక్తి కావడం. దీనికి తోడు గతంలో రెండు పర్యాయాలు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం ఉండడంతో ఈ పదవికి బచ్చు భాస్కర్ సమర్థుడని మాజీ అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి అన్నారు. ఇంతకాలం జమ్మికుంటకు చెందిన ప్రముఖ కాటన్ వ్యాపారి దొనకొండ మల్లారెడ్డి రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికావడంతో భాస్కర్‌ను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బొమ్మిడి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్‌తో పాటు పలువురు ప్రముఖ కాటన్ వ్యాపారులు పాల్గొన్నారు. బచ్చు భాస్కర్ ఎన్నిక పట్ల హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓదితల ప్రణవ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), ప్రముఖ వ్యాపారులు ముక్క శివకుమార్, గర్రెపల్లి రాజమౌళి, ఒల్లాల బాబిశెట్టి, రావికంటి బాబయ్య, అయిత యుగేందర్‌లు హర్షం వ్యక్తం చేసారు.

వైద్య సేవలను మెరుగు పరచాలి : డిఎంహెచ్ఓ

కరీంనగర్ హెల్త్, ప్రభాత వార్త: వైద్య సిబ్బంది ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా కలిసి ప్రజలకు వైద్య సేవలను మెరుగుపరచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావ్ అన్నారు. కట్ట రాంపూర్, సప్తగిరి కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్లను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు. హాజరు రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, ఎన్సిడి రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్, పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను, దాని రోజువారి టెంపరేచర్ రికార్డుల నమోదును పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్త, ఏఎన్ఎం, పంచాయతీ సెక్రెటరీ కలిసి ప్రతి వారము సమావేశం నిర్వహించి ఫీవర్ సర్వే, మెడికల్ క్యాంప్, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే గురించి చర్చించాలని సూచించారు. టీ హబ్ కు ఫీవర్ శాంపిల్స్ ఎప్పటికప్పుడు పంపించాలని, వైద్యాధికారులు ముందస్తుగా మెడికల్ క్యాంపు గురించి తెలియజేయాలని, పరిసరాల పరిశుభ్రత, డ్రింకింగ్ వాటర్ సోర్సెస్, వెక్టార్ బాండ్ వ్యాధుల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. సాయిరాజ్, డా.సాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షా బావ పరిస్థితుల వల్ల రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలి..

వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; ఎల్ నినో ప్రభావంతో వర్షా బావ పరిస్థితుల వల్ల రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ అన్నారు.అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ సంస్థ కరీంనగర్ వారి సౌజన్యంతో జమ్మికుంట మండలంలోని మడిపల్లి, తనుగుల, వావిలాల గ్రామాలలో క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించిడం జరిగిందని ఆయన తెలిపారు. మడిపల్లి గ్రామంలో పంట మార్పిడి పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి ప్రస్తుత ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల్లో పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగు చేయాలని సూచించారు.వావిలాల గ్రామంలో వరి పంటలో జీవ ఎరువుల వాడకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి భూమిలో అందుబాటులో లేని రూపంలో ఉన్న భాస్వరం, పొటాష్ ఎరువులను మొక్కలకు అందే విధంగా చేస్తాయని తెలిపారు. తనుగుల గ్రామంలో వరి పంటలో నానో ఎరువుల వాడకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి రసాయన ఎరువుల వాడకాన్ని పంట అవసరం మేరకే



వాడుకుంటూ నానో ఎరువులను స్ప్రే రూపంలో ఉపయోగిం చుకోవడం వలన నేల ఆరోగ్యం, పంట ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. పంటల సాగులో ఎదురయ్యే సమస్యలపై సలహాలు కొరకు స్థానిక కెవికె శాస్త్రవేత్త లను కానీ, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.



క్రీడలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంచుతాయని, కెరటాలను స్ఫూర్తిగా తీసుకొని పడిపోయి నప్పటికి లేచే ప్రయత్నం చేయాలని హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎస్జీఎఫ్ మండల స్థాయి అండర్ 14, అండర్ 17 బాల, బాలికల క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, వాటిని విద్యార్థులు సమానంగా తీసుకోవాలని అన్నారు. హుజూరాబాద్ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడు తూ... విద్యార్థులందరూ మంచి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇల్లందుల సమ్మయ్య, కోయల్కార్ భారతి, సందమల్ల పుణ్య, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్జీఎఫ్ మండల కార్యదర్శి చిరుత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, బి. తిరుమల, మ్యాకల తిరుపతి, సొల్లు బాబు, టిజీపేట గౌరవ అధ్యక్షులు సొల్లు సారయ్య, రిటైర్డ్ పిడి వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, హాకీ ఆసోసియేషన్ కార్యదర్శి బొడిగే తిరుపతి, పిడి, పిఈటిలు రేణుక, దూడ సత్యనందం, పి. రాజు, భాగ్యలక్ష్మి, కవిత, అనిల్, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన సేవలు అందించాలి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: మండల కేంద్రంలోని రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అగ్రిమాల్ యాజమాన్యాన్ని కోరారు. హుజూరాబాద్ పట్టణంలోని డిపో క్రాస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఖిహుజూరాబాద్ అగ్రిమాల్ఖి ఫెర్టిలైజర్ షాపును కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలతో పాటు వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల సేవలను అందుబా టులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ సిఐ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికుల అభ్యున్నతే లక్ష్యం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: చేనేత కార్మికుల సంక్షేమం, వారి అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం అవుతోంది. ఇందులో భాగంగా చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు బండారి సదానందం ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటైన చేనేత సెల్ మండల, పట్టణ కమిటీల సభ్యులకు నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు నియామక పత్రాలను అందజేశారు. చేనేత సెల్ మండల అధ్యక్షుడిగా కొమటి సదానందం, ప్రధాన కార్యదర్శిగా దాసి సదానందం, టౌన్ అధ్యక్షుడిగా మార్త రవీందర్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా గడ్డం రాఘవేంద్రలు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, సందమల్ల బాబు, చేనేత సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ తదితరులు పాల్గొన్నారు. తమ నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం, నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు, చేనేత రాష్ట్ర అధ్యక్షులు, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ తదితర సీనియర్ నాయకులకు నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: ప్రజా కవి కాళోజీ నారాయణ రావు



112వ జయంతి వేడుకలు బుధవారం హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ భాషకు, యాసకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన గొప్ప వైతాళికుడు, ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు అని పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కమిషనర్ బి. కిషన్, వార్డు కౌన్సిలర్ కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీట్ విజేతలకు సన్మానం



హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజూరాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించి ఇటీవల నీట్ పరీక్షలో ఉత్తీర్ణత పొంది డాక్టర్ సీట్లు పొందిన విద్యార్థులను సన్మానించినట్లు కళాశాల ప్రిన్సి పల్ వేణు మాధవ్ తెలిపారు. బుధవారం కళాశాల ఆవరణలో వైద్య కళాశాలలో సీట్లు పొందిన రుబియా ఫాతిమా, ఎస్. నాగ విశిష్ట లను తల్లిదండ్రులను ఘనంగా సత్కరించినట్లు ఆయన తెలిపారు. తమ కళాశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తు పట్ల తాము చూపు తున్న శ్రద్ధకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్. రాజేశ్వర్ రెడ్డి, కే. ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



రైతులకు అన్ని సదుపాయాలు

వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ సాధారణ సమావేశం మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు తెలంగాణలోని రెండోవ పెద్ద మార్కెట్ లాంటి ఈ మార్కెట్లో రైతులకు అనునిత్యం అన్ని విధాల సదుపాయాలు అందుబాటులో చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి మల్లేశం, డైరెక్టర్స్ కందాల తిరుపతి, రాజేశ్వర్ రావు, గడ్డం దీక్షిత్ కార్యాలయ సిబ్బందిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి

కమలాపూర్: ప్రభాతవార్త. కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ జి. కుమార్ అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ పీఓ ఏ. జ్యోతి మాట్లాడుతూ ఆయన సాహిత్యం యువతలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తుందని అన్నారు. తెలుగు అధ్యాపకురాలు శోభ కాళోజీ సాహిత్య విశిష్టతను వివరించారు.అనంతరం అధ్యాపకురాలు శోభను శాలువాతో సన్మానించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నీరు విడుదల చేయాలని రైతుల ఆవేదన

కమలాపూర్: ప్రభాత వార్త. కమలాపూర్ మండలం నేరెళ్ల గ్రామ రైతులు బుధవారం తమ సాగు, తాగునీటి సమస్యపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా తమ వాగుకు ఎస్సారెస్పీ నుండి కాకతీయ కెనాల్ ద్వారా నీరు వచ్చేదని, ప్రస్తుతం నీటి విడుదల నిలిచిపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని, తాగునీటి సమస్య కూడా తలెత్తుతోందని వాపోయారు. ఈ కార్యక్రమంలో రైతులు గోల్కొండ శ్రీకాంత్, చల్ల రవీందర్, గోల్కొండ లక్ష్మీపతి, ఆకుల రమేష్, నాయకం రఘుపతి, నాయకం రాకేష్, కొండం రాజయ్య, గోల్కొండ కుమారస్వామి, కోడూరి అజయ్, కొండం శంకర్, శివరాత్రి శ్రీనివాస్, కోడెపాక అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



నేడే ఆఖరు... రైతన్న త్వరపడు...

ఆన్‌లైన్ చేస్తేనే రూ. 500 బోనస్
రైతులకు అదనపు ఆదాయం
నేటితో ముగియనున్న రిజిస్ట్రేషన్
ఏడు సన్న రకాల వడ్లకు
వర్తింపు గడువు పెంచాలంటున్న రైతులు

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వరి సాగు చేస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ రైతులకు అదనపు భరోసాను కల్పిస్తోంది. సాధారణ రకాలతో పోలిస్తే సన్న రకాలకు మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో పాటు ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో రైతులు సన్న వడ్ల సాగువైపు ఆసక్తి చూపుతున్నారు... ఆన్‌లైన్ చేస్తేనే రూ. 500 బోనస్ వర్షాకాలం సీజన్ లో వరి పంట సన్నరకం సాగు చేసిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందించే క్వింటాలుకు 500 రూపాయల బోనస్ పొందేందుకు రైతులు తాము సాగు చేస్తున్న సన్నరకం విత్తనాల వివరాలను వ్యవసాయ శాఖ పోర్టల్ లో ఆన్‌లైన్ లో లేదా సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాన్ని సమర్పించి సంబంధిత అధికారుల దగ్గర నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. రైతులకు అదనపు ఆదాయంప్రభుత్వ మద్దతు ధరకు అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ లభించడంతో సన్న వడ్లు పండించే రైతులకు అదనపు ఆదాయం సమకూరనుంది. సన్నరకాల సాగును ప్రోత్సహించడం ద్వారా నాణ్యమైన బియ్యం ఉత్పత్తిని పెంచడంతో పాటు వినియోగదారులకు సన్నబియ్యం అందుబాటులోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా ఉండవచ్చు అనేది మార్కెట్ వర్గాలు అంచనా... నేటితో ముగియనున్న రిజిస్ట్రేషన్ వానాకాలంలో వరి సన్న రకం సాగు చేస్తున్న రైతులు విత్తనాలను ఫర్టిలైజర్ డీలర్ వద్ద కొనుగోలు చేసి ఉంటే అక్కడే నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది. సీడ్ ప్లాంట్ లు లేదా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి కొనుగోలు చేసినట్లయితే, ఆ రసీదు జిరాక్స్ తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ ఫారంను వ్యవసాయ అధికారులకు అందించి వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర రైతుల వద్ద నుంచి విత్తనాలు తీసుకున్న సందర్భాలలో లేదా సొంత పాత వడ్లను విత్తనాలుగా వాడిన రైతులు కూడా సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించి వారి దగ్గర వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. వ్యవసాయ శాఖ వెబ్ పోర్టల్ లో ఆన్‌లైన్ లో నమోదు చేసుకునేందుకు, వ్యవసాయ అధికారుల దగ్గర



వివరాలు సమర్పించేందుకు నేడే ఆఖరి తేదీగా వ్యవసాయ అధికారులు సూచించారు... ఏడు సన్న రకాల వడ్లకు వర్తింపుప్రభుత్వం గతంలో 33 సన్నరకాలను గుర్తించి క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించగా, 202627 ఆర్థిక సంవత్సరం వర్షాకాల సీజన్‌లో ఎంపిక చేసిన ఏడు రకాలకే బోనస్ వర్తించేలా మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ సీజన్‌లో ప్రభుత్వం గుర్తించిన బీపీటీ5204, తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్15048), కునారం సన్నాలు (కేఎన్ఎం1638), జైశ్రీరామ్, హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్44 (సిద్ధి), కేఎన్ఎం7715 రకాల ధాన్యాన్ని సాగు చేసిన రైతులకే క్వింటాల్‌కు రూ.500 బోనస్ వర్తించనుంది. ప్రభుత్వం సూచించిన సన్న రకాలు కాకుండా వేరే సన్న రకాలు సాగు చేస్తున్న రైతులకు నిరాశే మిగిలనుంది. గడువు పెంచాలంటున్న రైతులుసన్నరకం సాగు చేస్తున్న రైతులు చివరి సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా తమ పంట వివరాలను ముందుగానే నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించినప్పటికీ, రైతులకు ఆన్‌లైన్ నమోదు పై అవగాహన లేకపోవడం వల్ల సరైన సమయంలో నమోదు చేయలేకపోయారు. నిర్ణయించిన రకాలకే బోనస్ వర్తించనున్నందున రైతులు విత్తన రకం, కొనుగోలు వివరాలు, సాగు విస్తీర్ణం వంటి అంశాలను సరిగ్గా నమోదు చేసుకోవాల్సిన ఉంటుంది. బోనస్ పథకం సన్నరకాల సాగుకు ఊతమిస్తుండటంతో ఈసారి కరీంనగర్ జిల్లాలోనూ సన్న వడ్ల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం రైతులకు ఆన్‌లైన్ నమోదు పై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, గడువును మరికొంత సమయం పెంచాలని రైతులు కోరుకుంటున్నారు

పాడి రైతుల దార్శనికుడు కురియన్

డెయిరీలో కురియన్ వర్ధంతి

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త

పాల ఉత్పత్తిదారులను రైతు సహకార సంఘాలుగా మార్చాలనే దార్శనికత కలిగిన మేధావి డా.వర్గీస్ కురియన్ అని కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (కరీంనగర్ డెయిరీ) చైర్మన్ సి.హెచ్.రాజేశ్వరరావు కొనియాడారు. శ్వేత విప్లవ పితామహుడు డా.వర్గీస్ కురియన్ 14వ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని డెయిరీ ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని పాల కొరత ఉన్న దేశం నుండి ప్రపంచంలోనే అగ్రగామి పాల ఉత్పత్తిదారుగా మార్చడంలో ఆయన దార్శనికత సహాయపడిందన్నారు. కురియన్ చూపిన బాటలో నడుస్తూ పాల విక్రయాలు, కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ డెయిరీని నంబర్ వన్ డెయిరీగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రస్తుతం రోజుకు 2 లక్షల లీటర్ల



పాలను సేకరిస్తున్నామని, అంతే పరిమాణంలో పాలు, పెరుగు, స్వీట్లు, పనీర్ వంటి ఇతర పాల ఉత్పత్తులను విక్రయిస్తున్నామని ఆయన తెలిపారు. రోజుకు 5 లక్షల లీటర్ల పాలను సేకరించడంతో పాటు, అమ్మకాలను కూడా అదే స్థాయికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ పి.శంకర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ టి.రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ కరీంనగర్ దిశగా అధునాతన సాంకేతిక

ఐఫాట్ ఇండియా2026లో
మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

నగరాన్ని మరింత పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ముంబైలో పర్యటిస్తున్నారు. బొంబాయి ఎగ్జిబిషన్ సెంటర్‌లో సెప్టెంబర్ 9 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న 13వ ఐఫాట్ ఇండియా 2026 అంతర్జాతీయ ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ప్రదర్శనలో నీటి నిర్వహణ, వ్యర్థాల రీసైక్లింగ్, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతికతలను ఆయన పరిశీలించారు. కరీంనగర్ నగర అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను ఎలా వినియోగించుకోవచ్చనే అంశంపై వివిధ దేశాలకు చెందిన నిపుణులతో చర్చించారు. తాగునీటి సరఫరా వ్యవస్థను డిజిటలైజ్ చేయడం, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణ, జల వనరుల పునరుద్ధరణకు సంబంధించిన అధునిక విధానాలను పరిశీలించారు. నగరంలో సేకరించే చెత్తను శాస్త్రీయ పద్ధతిలో వేరు చేయడం, ప్లాస్టిక్, డ్రై వేస్ట్ పునర్వినియోగం, పారిశుధ్య పనులను వేగవంతం చేసే అధునాతన స్వీపింగ్ యంత్రాలు, కాలుష్య నియంత్రణ పరికరాల పనితీరును ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రపంచంలోని వివిధ నగరాల్లో విజయవంతంగా అమలవుతున్న పర్యావరణహిత విధానాలు, సాంకేతిక పరిష్కారాలు, వాటి ద్వారా సాధిస్తున్న ఫలితాలపై ప్రదర్శనలో వివరాలు తెలుసుకున్నారు. కరీంనగర్‌లో పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, నీటి వనరుల పరిరక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సాంకేతికతలు ఎంత వరకు ఉపయోగపడతాయనే దానిపై అధ్యయనం చేస్తున్నట్లు



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

సర్పంచ్ ఆశోద శ్రీనివాస్



తిమ్మాపూర్, ప్రభాత వార్త: మండలంలోని పోరండ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచి ఆశోద శ్రీనివాస్ ఉప సర్పంచ్ నీలం ఓదెలు వార్డు మెంబర్ వంశీ , సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, అడ్వకేట్ పార్నంది అనిల్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. పేద విద్యార్థులకు పెడుతున్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో రాజీ పడవద్దని నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు ఇతర మౌలిక అంశాలను విద్యార్థులు చైతన్యం కల్పించాలని సూచించారు. వంటశాలను తరగతి గదులను పరిశీలించి కాసేపు విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచేందుకు విద్యార్థుల యొక్క నాణ్యతనే ప్రమాణికంగా తీసుకోవాలని ఆ విధంగా విద్యను అందించాలని కోరారు.

ఘనంగా బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి జన్మదిన వేడుకలు.



'.మానకొండూర్, ప్రభాతవార్త: మానకొండూర్ మండల బీజేపీ అధ్యక్షుడు కంది రాజిరెడ్డి జన్మదిన వేడుకలను బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లె చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు కంది రాజిరెడ్డికి పుష్పగుచ్చలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు మాట్లాడుతూ కంది రాజి రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు,మియపురం లక్ష్మణచారి,రాపాక ప్రవీణ్, సొన్నకుల శ్రీనివాస్, ప్రదీప్ యాదవ్, కుమార్ యాదవ్, రమణయ్య, అశ్విన్, బలరాం, నరేందర్,సునంద్, మర్రి అంజి, సురేష్, పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన

సర్పంచ్ సూరం సప్న మహేందర్ రెడ్డి



తిమ్మాపూర్, ప్రభాతవార్త :కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు మంజూరు అయిన కంప్యూటర్ ల్యాబ్ ను బుధవారం గ్రామ సర్పంచ్ సూరం స్వప్న మహేందర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో యం ఈ ఒ వంగల శ్రీనివాస్ కాంప్లెక్స్ హెడమాస్టర్ ప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు జూప మంజుల, సీఆర్పీ పి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ఆధ్యాత్మిక శోభతో విలసిల్లిన పొలాస సహస్ర లింగాల క్షేత్రం

వేయి లింగాలకు అన్నాభిషేక మహోత్సవం...
శివనామస్మరణతో పులకించిన భక్తజనం

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

పరమశివుని కరుణాకటాక్షాలకు నిలయమైన పొలాస సహస్ర లింగాల దేవాలయం బుధవారం శివమయమైంది. వేలాది మంది భక్తుల కొలహలంతో జాతర వాతావరణం నెలకొన్నది. శ్రావణ మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అన్నపూజ మహోత్సవం భక్తి పారవశ్యంతో, వేదమంత్ర ఘోషతో అలరారింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ నలమాస గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దివ్య కార్యక్రమంలో వేయి శివలింగాలు అన్నాభిషేకంతో దేదీప్య మానంగా వెలిగిపోయాయి. భక్తులు తమ స్వహస్తాలతో శివయ్యకు అన్నాన్ని సమర్పించి, ఆత్మానందం పొందారు. "హర హర మహాదేవ శంభో శంకర" అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది. జగిత్యాల జిల్లా నలుమూలల



నుండే కాకుండా కరీంనగర్, నిర్మల్, మంచిర్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రాగ హైదరాబాద్ నుండి సైతం భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. వేయి లింగాలకు అన్న పూజ మహోత్సవాన్ని తిలకించిన భక్తుల ఆనందానికి అవధులు లేవని భక్తులు తెలిపారు. ఈ పుణ్య కార్యక్రమం చూడడం పూర్వ జన్మ సుకృతమని మహిళా భక్తులు చెట్ల జానకి టీం సభ్యులు, తదితరులు పేర్కొన్నారు. భజన బృందాల సంకీర్తనలు, మంగళహారతి గీతాలతో క్షేత్రమంతా జాతర శోభను సంతరించుకుంది. అనంతరం వేద పండితులు భక్తులకు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపి, హారతి, ఆశీర్వచనం అందించారు. ఈ మహోత్సవంలో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం దంపతులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్ దంపతులు, పురానిపేట ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ కొత్త ప్రతాప్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డిమంజుల దంపతులు, ఆలయ ట్రస్టీ సభ్యులు శేఖర్ దంపతులు, జగిత్యాల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ఆడువాల జ్యోతి, ఎడమల పద్మారెడ్డి, చెట్ల జానకి బృందం, బొందుకూరి శ్రీనివాస చారి, తదితర ప్రముఖులు, ట్రస్టీ సభ్యులు, మహిళా సేవకురాళ్లు పాల్గొన్నారు.

లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

జగిత్యాల పట్టణంలోని పురాణిపేటలో లోకమాత పోచమ్మ తల్లి దేవాలయంలో 64 వ వార్షికోత్సవ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి నాయకులు తాటిపర్తి రాంచంద్ర రెడ్డి వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్ శ్రీ రాముల గంగాధర్ కొక్కుల గంగాధర్ హరి తదితర నాయకులు పాల్గొన్నారుజీవన్ రెడ్డి మాట్లాడుతూ... లోకమాత పోచమ్మ తల్లి ఆశీసులు యావత్ సమాజంపై ఉండాలిపాలినో ప్రభావంతో ప్రకృతి పర్యావరణం వికాటం కలగకుండా సంవృద్ధిగా పంటలు పండాలని కోరారు.

మాజీ మంత్రి రాజేశం గౌడ్ పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

మాజీ మంత్రి గోడిసెల రాజేశం గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శిం చారు. ఇటీవల మోకాళ్ల శస్త్రచికిత్స చేయించు కున్న రాజేశం గౌడ్ ఆరోగ్య వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యం కోలుకోవాలని సంజ య్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆందోళన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉద్దేశించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ నేతృత్వ ంలో నాయకులు,కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోట జగన్,జిల్లా కోశాధికారి గిద్దె శంకర్,అఖిల భారత అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ,మాల మహానాడు పట్టణ అధ్యక్షులు కడమండ కమలాకర్,జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుమాల రాజ్ కుమార్,బాసమల్ల చంద్రశేఖర్,తక్కళ్ళ దేవయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

ఎమ్మెల్యే శంకరయ్య, సిఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలి

బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

కేసీఆర్ చావును కోరుతూ డప్పు కొట్టిన ఎమ్మెల్యే శంకర్ తోపాటు, నేరాన్ని ప్రోత్సహించిన సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని జగిత్యాల పట్టణంలో బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కేంద్రంలోని పరిషత్ తోలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, మాజీ మున్సిపల్ చేర్మెన్స్ దేశాయి, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కౌన్సిలర్లు, బీ



ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత మాట్లాడుతూ .కెసిఆర్ చావు డప్పు కొడతామన్న ఎమ్మెల్యే శంకరయ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..చట్టం కాంగ్రెస్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు

విధులకు ఆటంకం కలిగిస్తున్న మహిళా కౌన్సిలర్ల భర్తలు

జిల్లా సంక్షేమ అధికారికి అంగన్వాడి టీచర్ల ఫిర్యాదు

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో మహిళా కౌన్సిలర్ల భర్తలు అనవసర జోక్యం చేసుకుంటూ తమ విధులకు ఆటంకం కలిగిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పట్టణంలోని పలువురు అంగన్వాడి టీచర్లు బుధవారం జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో మహిళా కౌన్సిలర్ల భర్తలు అంగన్వాడి కేంద్రాలకు తరచుగా వస్తూ తమపై పెత్తనం చెలాయించడమే కాకుండా లబ్ధిదారుల ముందు తమను దుర్భాషలాడుతూ అవమానాలకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ మాట్లాడుతూ మహిళా కౌన్సిలర్ల భర్తలు అంగన్వాడి కేంద్రాల నిర్వాహన విషయంలో జోక్యం చేసుకోవడం సరికాదని ఏవైనా లోపాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి అంగన్వాడీ టీచర్ల విధులకుఆటంకాలు కలిగిస్తే సహించేది లేదని, ఈ విషయం మున్సిపల్ చైర్మన్, కమిషనర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

తాత మధు, నవీన్ రెడ్డిలను సస్పెండ్ చేయడాన్ని హర్షిస్తున్నాం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ దుమాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద దళిత నాయకులు డప్పులతో నిరసన తెలిపిన అనంతరం, బి ర్ స్ నాయకులు ఆ ప్రదేశాన్ని పాలు, పసుపు నీటితో శుద్ధి చేయడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. దళితులు పాల్గొన్న ప్రదేశాన్ని ఈ విధంగా శుద్ధి చేయడం ముమ్మాటికీ కుల వివక్షకు నిదర్శనమని దుమాల రాజ్ కుమార్ అన్నారు.

ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ బొల్లారపు గిరిధర్, మద్దెల నారాయణ, దాసరి సతీష్, భూమేష్, కంటే అంజయ్య, కోలేపాక మల్లేష్, కడమండ కమలాకర్, కొంగర పవన్, తడగొండ లక్ష్మణ్, మేక పవన్, గజ్జెల రాజు, నక్క అశోక్, దుమాల కిషోర్, సుద్దాల గంగాధర్, సంపత్ కుమార్, కట్కూరి సురేష్, గిద్దె శంకర్, బాపూరావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



పద్య పఠన పోటీల్లో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన మండల స్థాయి పద్య పఠన పోటీలలో జగిత్యాల మండలం రూరల్ తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు సాధించారు. ఈ పోటీలలో పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని ఎన్. వారాహి జూనియర్ విభాగంలో మొదటి బహుమతి గెలుచుకోగా, 9వ తరగతి విద్యార్థిని కె.జయశ్రీ సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభ చాటారు. తెలుగు ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,ఎస్.కిష్టయ్య,నరేష్‌ల సరైన మార్గదర్శకత్వం లోనే విద్యార్థులు ఈ ఘన విజయం సాధించారని పాఠశాల వర్గాలు తెలిపాయి. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులను,వారికి శిక్షణ ఇచ్చిన తెలుగు ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ సరితా దేవి,వైస్ ప్రిన్సిపల్ నాగేష్ ,ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత వహించాలి

జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పరిధిలోని కల్లెడ, తక్కళ్లపెల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ఫారాల్లో నమోదైన తప్పులు, నోటీసుల జారీ,పెండింగ్ కేసులు,అలాగే సవరణ పూర్తయిన కేసుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్ల పేరు, ఇంటిపేరు,ఫోటోల్లో ఎలాంటి తేడాలు ఉన్నా నిబంధనల ప్రకారం వెంటనే సరిచేయాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా అత్యంత పారదర్శకంగా,పకడ్బందీగా వ్యవహరించాలని ఈఆర్వోలు ,బిఎల్వోలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

జగిత్యాల పట్టణంలోని బేడ బుడగ జంగాల కాలనీలో పోచమ్మ బోనాల కార్యక్రమంలో పూజలలో పాల్గొన్నారు. మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తాటిపర్తి బాలకృష్ణ రెడ్డి కాలనీ వాసులు సంఘ సభ్యులు మాట్లాడుతూగతంలో మా సంఘ సబ్యులకు మాకు ఏ అవసరం వచ్చిన మాకు పెద్దన్నగా జీవన్ రెడ్డి అండగా నిబడ్డారుమాకు కుల ధ్రువీకరణ పత్రం ఇప్పించారు జీవన్ రెడ్డి సార్ ఇప్పించడం వలన మాకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మా వారికి సర్టిఫికెట్ వచ్చాయిఈ కాలనీ ఏర్పాటు కావడం జరిగింది అంటే అది జీవన్ రెడ్డి సహకారం తోనే మాకు బడి కుల సంఘ భవనం ఏర్పాటు చేశారుఇప్పుడు పోచమ్మ దేవాలయం నిర్మాణానికి సహకారం చేయాలని కోరారుజీవన్ రెడ్డి మాట్లాడుతూ... బుడగ జంగాల కాలనీని ఒక మాడల్ కలనిగా తీర్చిదిద్దుతాంకేసీఆర్ ముఖ్యమంత్రి కావడం కాయం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అందరికి డబల్ బెడ్రూం ఇంటి నిర్మాణ కార్యక్రమం చేపడుదాంగతంలో కూడా నేను ఇప్పుడు మీరంతా అనట్టుగా మీకు కుల ధ్రువీకరణ పత్రం కానీ సంఘ భవనం కానీ బడి కానీ ఏదైనా మీకు అండగా నిలిచానుఇప్పుడు కూడా పోచమ్మ గుడి నిర్మాణం కోసం మీకు తోడు నిలుస్తాంప్రభుత్వం మీకు ఎం సహాయం చేస్తుందో తెలియదు కానీ బి ఆర్ ఎస్ పార్టీ తరుపున కంకర కానీ స్టీల్ కానీ మీకు బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన మా సహాయ సహకారం అందిస్తాం అని అన్నారు

పట్టించుకుని విద్యుత్ శాఖ అధికారులు

పచ్చునూర్ లో మూలమలుపు వద్ద విద్యుత్ స్తంభం

మానకొండూర్, ప్రభాతవార్త: మానకొండూర్ మండల పచ్చునూర్ గ్రామ యాదవ్ నగర్ లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ఎదురుగా మూల మలుపు వద్ద ఉన్న విద్యుత్ స్థంభం కి ఉన్న మినీ ట్రాన్స్ఫార్మర్స్ పొంచి ఉందని స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కరీంనగర్ జమ్మికుంట వెళ్లే ప్రధాన రహదారి అయిన యాదవ నగర్ లో మూల మలుపు వద్ద ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉండడంతో ప్రధాన రహదారిపై నిత్యం లారీలు, బస్సులు కరీంనగర్ కు వెళ్తుంటాయి. వాహనాల్లో ప్రయానిస్తున్న ప్రయాణికులు విద్యుత్ ఘాతానికి గురయ్యే సంఘటనలు తప్పినవని ప్రత్యక్షగా చూసిన కొందరు గ్రామస్థులు అంటున్నారు. విద్యుత్ స్తంభంతో పెను ప్రమాదం చోటు చేసుకోక ముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం

హాజరైన 200 మంది క్రీడాకారులు

చిగురుమామిడి, ప్రభాత వార్త : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారి చింతల జయప్రద, ఎస్సై జగదీశ్వర్ అన్నారు. చిగురుమామిడి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పాఠశాలల క్రీడా సమాఖ్య క్రీడలను ఇందుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ క్రీడాకారులు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలన్నారు. చదువుకు అవసరమైన జ్ఞానం, ఆలోచన శక్తి క్రీడలతో పెంపొందుతాయని, మానసిక ఉత్సాహం, శారీరక అభివృద్ధి జరుగుతాయని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని, గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొనడమే ఒక విజయంగా భావించాలన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుంచి హాజరైన 200 మంది క్రీడాకారులకు అండర్ 14, అండర్ 17 బాలికల విభాగంలో ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలలో ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,



ఇందుర్తి గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్, ఉప సర్పంచ్ అనిల్ కుమార్, వార్డు మెంబర్లు లక్ష్మి , పూజ, కిరణ్, అనిల్, బాబు, ఉమర్, చిగురుమామిడి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇర్షాద్, వివిధ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హెడ్మాస్టర్లు విజయలక్ష్మి , లక్ష్మణ్ రావు, మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనకం సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందె సురేష్ , వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయ బృందం,ది పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి..

మానకొండూర్ సిఐ శ్రీలత

మానకొండూర్, ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాలను కుల మతాలకు అతీతంగా శాంతియూతంగా జరుపుకోవాలని మానకొండూరు సిఐ శ్రీలత కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతియుత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానకొండూర్ సిఐ శ్రీలత మాట్లాడుతూ.. ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కుల మతాలకతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపం నిర్వాహకులు పోలీసులు అనుమతి తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద డీజే సౌండ్స్ పెడితే కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ మండపాల వద్ద రాత్రి



వేళలో నిర్వాహకులు జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. గణేష్ భక్తులు తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు, మండపం నిర్వాహకులు, మండల నాయకులు, పాల్గొన్నారు.

గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న రంగు మోనిక

.. గంగిపల్లిలో ప్రజల సంబరాలు..

మానకొండూర్, ప్రభాతవార్త

: మానకొండూర్ మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన పూసాల శరత్ (ఎస్ఐ), సతీమణి రంగు మోనిక కు న్యాయశాస్త్రంలో పీహెచ్డీ పట్టా సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో భాగంగా గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా రంగు మోనిక డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రంగు మోనిక భర్త పూసాల శరత్ (ఎస్ఐ) ప్రోత్సాహంతో సతీమణి రంగు మోనిక 2015లో ఎల్ఎల్బీ పూర్తి చేసి, 2016లో నల్సార్ విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్ఎం పట్టా పొందారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల సీనియర్ ప్రొఫెసర్ జి.బి. రెడ్డి పర్యవేక్షణలో “బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఇన్ హైదరాబాద్ సిటీ, ఎ లీగల్ స్టడీ అనే అంశంపై మోనిక సమర్పించిన పరిశోధనా పత్రానికి విశ్వవిద్యాలయం పీహెచ్డీని ప్రదానం చేసినట్లు తెలిపారు. న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్



సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ వాల ప్రదీప్ రావు, మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, శ్రీ సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు రంగు మోనికను అభినందించారు. దీంతో గంగిపల్లి గ్రామంలో పలువురు స్వీట్లు పంపిణీ చేపట్టి సంబరాలు నిర్వహించుకున్నారు. తన భర్త పూసాల శరత్ (ఎస్ఐ) ప్రోత్సాహంతో నే పీహెచ్ డి పూర్తిచేసి డాక్టరేట్ పట్టా గవర్నర్ చేతుల మీదుగా అందుకోవడం ఎంతో గౌరవంగా ఉందని డాక్టర్. మోనిక తెలిపారు.

గ్రామానికి వైకుంఠ రథం బహుకరణ



చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ కాంతాల రాధా, వెంకటరెడ్డి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నవాబుపేట గ్రామపంచాయతీకి బుధవారం వైకుంఠ రథాన్ని బహుకరణ చేసినారు. బహుకరణ చేసిన కాంతాల రాధా, వెంకటరెడ్డి వెల్ఫేర్ సొసైటీ వారికి సర్పంచ్ గూళ్ల రజిత రాజు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ రజిత మాట్లాడుతూ వైకుంఠ రథం సేవలు గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.

తిమ్మాపూర్ లో తెలంగాణ భాషా దినోత్సవం

..తిమ్మాపూర్, ప్రభాత వార్త

:తిమ్మాపూర్ మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ కళాశాల పాఠశాలలో బుధవారం తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు ముఖ్య అతిథి డా. బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బలహీనతలను అధిగమించడమే వ్యక్తిత్వ వికాసం అన్నారు. పేదరికాన్ని జయించే ఆయుధం విద్యనే అన్నారు. ప్రిన్సిపల్ డా. పి.సరిత, మర్రిపెల్లి మహేందర్ పాల్గొన్నారు.

మెడికల్ ఫిజిక్స్‌లో డాక్టరేట్ సాధించిన గట్టు రమేష్ గౌడ్



మానకొండూర్, ప్రభాతవార్త:

మండలం శంషాబాద్ గ్రామానికి చెందిన గట్టు రమేష్ గౌడ్ మెడికల్ ఫిజిక్స్ రంగంలో విశేష ప్రతిభను కనబరిచి పీహెచ్‌డీ పట్టా సాధించినట్లు తెలిపారు . ఇటీవల జరిగిన 85వ స్నాతకోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా రమేష్ గౌడ్ డాక్టరేట్ పట్టాను అందుకోవడం జరిగింది. గట్టు రమేష్ గౌడ్ మెడికల్ ఫిజిక్స్‌లో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ సాధించడం గొప్ప విషయమని పలువురు ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. రమేష్ గౌడ్ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి ఉన్నత విద్యలో రాణిస్తూ, వైద్యరంగానికి అత్యంత కీలకమైన మెడికల్ ఫిజిక్స్ వంటి ప్రత్యేక శాస్త్రీయ విభాగంలో పీహెచ్‌డీ సాధించడం, గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు.గట్టు రమేష్ గౌడ్‌కు పీహెచ్‌డీ పట్టా అందుకోవడం, విద్యా ప్రస్థానంలో ఒక గొప్ప మైలురాయిగా నిలిచిందని,గ్రామీణ ప్రాంతం నుంచి విద్యారంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి, రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకోవడం శంషాబాద్ గ్రామానికే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మెడికల్ ఫిజిక్స్ రంగంలో మరింత విస్తృతంగా పరిశోధనలు చేపట్టి, క్యాన్సర్ చికిత్సతో పాటు వైద్యరంగ అభివృద్ధికి తన వంతు కృషి చేయడమే తమ లక్ష్యమని డాక్టర్, గట్టు రమేష్ గౌడ్ అన్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్, భారత్ బయోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ ఎల్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు